నేటి దినపత్రిక
# సూర్య
శుక్రవారం
27 అక్టోబర్
2023
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

# తరుగు పేరుతో..
# పక్కా దగా..!

**బంగారు నగలు తయారీలో వర్తకుల దోపిడీ మూడు పూలు ఆరు కాయల చందంగా తరుగు దగ్గర నుంచి మజూరి వరకు బంగారు వ్యాపారులు వినియోగదారులను ఎడాపెడాదోచేస్తున్నారు. నగల తయారీలో రాగి, వెండి ఎక్కువగా కలిపి బంగారం రేటు వసూలు చేస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో నగల తయారీలో మాసాలు జరుగుతున్న తనిఖీ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. జువెలరీ షాపుల యాజమాన్యం అనుసరిస్తున్న అక్రమ వ్యాపారం వల్ల ప్రభుత్వ ఆదాయానికి రూ.. కోట్లలో గండిపడుతోంది. కొంతమంది వ్యాపారులు అక్కడక్కడ దొంగ బంగారాన్ని కూడా కొనుగోలు చేసి దాన్ని కరిగించి రూపురేఖలు మార్చి విక్రయించి సొమ్ము చేసుకుంటున్న ఘనులు కూడా ఉన్నారు. అక్రమార్కుల వల్ల పసిడి జీరో వ్యాపారం లోకి వెళ్ళిపోయింది. హాల్ మార్క్ నిర్ణయించే బి ఎస్ఐ స్టాండర్డ్ బంగారం తనిఖీ కేంద్రం కూడా సక్రమంగా పనిచేయకపోవడంతో అక్రమార్కుడు ఇస్తారాజ్యంగా చెల రేగిపోతున్నారు.. మెరుగు పేరుతో బంగారాన్ని బాగా కరగదీసి ఎగరేసుకుపోతున్నారు. అలా కరగదీసిన బంగారు 70 శాతం పసిడి, మిగిలింది కల్తీ ఉంటున్నట్లు తెలుస్తోంది. దీంతో నమ్మకం, నకిలీ ఒకటిగా మారాయనే విమర్శ వినవస్తోంది..**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

- జోరుగా సాగుతున్న జీరో వ్యాపారం
- చోరీ నగలు కొనుగోలు చేస్తున్న వైనం
- పసిడి వ్యాపారంలో మాయాజాలం
- తూకంలోనూ చేతివాటం

వినియోగదారుని నమ్మకంపైనే అధార పడి నడిచే బంగారం నగల తయారీ, విక్రయాల్లో కల్తీ రాజ్యమేలుతుంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో అనేక పట్టణాల్లో నాణ్యతలేని బంగారం,కాకి బంగారం విక్రయాలతో, కొనుగోళ్లతో ప్రజలు మోసపోతున్నారు. వ్యాపారులు నాణ్యత తక్కువగా ఉన్న బంగారం వినియోగదారులకు అంటగడుతూ.. భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. బంగార వ్యాపారులు చాలా మంది రసీదులు ఇవ్వకుండా ప్రభుత్వ పన్నులు కూడ ఎగవేస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వం ఖజానాకు కోట్లాది రూపాయలు కన్నం పడుతోంది. అంతేకాక వాణిజ్య పన్నుల శాఖ పన్నుల చెల్లింపులోనూ, ఆదాయ పన్నుల చెల్లింపులోనూ, ఎగనామం పెడుతున్నారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో బంగారం నగల హాల్‌మార్క్ నిర్ణయించే బిఎస్ఐ స్టాండర్డ్ బంగారం తనిఖీ కేంద్రం సక్రమంగా పని చేయక పోవడంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వెరసి కల్తీ ఎక్కువగా ఉండి బంగారం శాతం తక్కువగా ఉన్న నగలు కొనుగోలు చేసి ఈ ప్రాంత ప్రజలు మోసపోతున్నారు. ఒకప్పుడు కులవృత్తికి పరిమితమైన బంగారం నగల తయారీలో వివిధ వర్గాల వ్యాపారులు రంగప్రవేశం చేశారు. దానికి తోడు జిల్లా కేంద్రాల్లో కార్పొరేట్ సంస్థలు వెలిశాయి. దీంతో కులవృత్తిని నమ్ముకున్న కంసాలీలు కూలీలయ్యారు. బహుళజాతి సంస్థలు, పెట్టుబడిదారుల దుకాణాల్లో రోజువారీ కూలీలుగా పొట్టపోసుకుంటున్నారు. కంసాలీల పనితనాన్ని పెట్టుబడిగా పెట్టి వ్యాపారులు సిండికేట్‌గా మారి, దోపిడీకి పాల్పడుతున్నారు. బంగారం తూకంలో కూడ మోసం జరుగుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. ఎక్కడ బంగారం సొత్తు చోరీ జరిగిన ఉమ్మడి జిల్లాలో కొంతమంది వ్యాపారులనే తీసుకువెళ్లడం జరుగుతోంది. తరచూ భారీ ఎత్తున రికవరీలు కూడా జరుగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో జిల్లాలో బంగారం వ్యాపారంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యాపారంలో ఎలాంటి రిజిష్టర్‌లు నిర్వహించడం లేదని తెలుస్తోంది కల్తీ బంగారంతో ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్వచ్ఛమైన బంగారం 24 క్యారెట్లు ఉండి. 100 శాతం ఫిట్‌నెస్ కలిగి ఉండాలి. బంగారు నగలలో బంగారం శాతం 91.6 నాణ్యత కలిగి ఉండాలి. అలాగే 22 క్యారెట్స్ కలిగి ఉండాలి. ఎందుకంటే బంగారు నగలు తయారు చేసేటప్పుడు అతకడం కోసం అందులో రాగి, వెండిని కలుపుతారు. అయితే ప్రస్తుతం కెడియం అనేలోహాన్ని కలుపుతున్నారు. కెడియం మిగతా 3వ పేజీలో





## సీఐడీ కాల్‌డేటా వివరాలు కావాలన్న పిటిషన్‌పై విచారణ వాయిదా

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

తెదేపా అధినేత చంద్రబాబు అరెస్టు సమయంలో అక్కడున్న సీఐడీ అధికారుల కాల్‌డేటా రికార్డు కావాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం ఏసీబీ కోర్టులో విచారణ జరిగింది.,ఈ పిటిషన్‌పై సీఐడీ అధికారులు కౌంటరు దాఖలు చేశారు. తదుపరి విచారణను న్యాయస్థానం శుక్రవారానికి వాయిదా వేసింది. అరెస్టు చేసే సమయానికి ముందు సీఐడీ అధికారులు పలువుర్ని ఫోన్ ద్వారా సంప్రదించారని, ఆ వివరాలు తెలిస్తే అరెస్టులో కీలక విషయాలు బయటపడతాయని చంద్రబాబు తరఫు న్యాయవాది గత విచారణ సందర్భంగా వాదించారు. దర్యాప్తు సమయంలో కేసుకు సంబంధించి అధికారులు పలువురిని సంప్రదిస్తుంటారని సీఐడీ తరఫు న్యాయవాది గతంలో కోర్టుకు తెలిపారు. ఆ సమయంలో అధికారుల కాల్‌డేటా ఇవ్వడం గోప్యతకు భంగమని, ఆ ప్రభావం విచారణపై పడుతుందని సీఐడీ న్యాయవాది అన్నారు. ఇదే విషయాన్ని కౌంటర్‌లో పేర్కొన్నట్టు తెలుస్తోంది.

## జగన్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంది

- సామాజిక సాధికార యాత్ర ద్వారా ప్రజలకు జరిగిన సామాజిక ధర్మాన్ని వివరిస్తాం
- మూడున్నర కోట్ల ప్రజల సాధికారతను తెలియజేస్తాం
- రిమాండ్ ఖైదీ కోసం భువనేశ్వరి యాత్ర
- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో పాటు పవన్ కళ్యాణ్ ఇంగ్లీష్ మాట్లాడగలరా
- మంత్రులు జోగి రమేష్, ఆదిమూలపు సురేష్






**తెనాలిరూరల్, మేజర్ న్యూస్**

సామాజిక సాధికార బస్సు యాత్ర ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అన్ని రంగాల్లో సామాజికంగా అభివృద్ధి ఏమి కల్పించారో తెలిపేదే సామాజిక సాధికార బస్సు యాత్రని రాష్ట్ర మంత్రులు జోగి రమేష్, ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర రూరల్ మండలం కొలకలూరు గ్రామం బాపయ్యపేట నుంచి గురువారం ప్రారంభమైంది. తొలుత గ్రామంలో ఉన్న శాలివాహనులతో ముఖాముఖిగా మాట్లాడగా వారి సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు.వర్షం కురిస్తే కుండల తయారీకి ఏర్పాటు చేసుకున్న బట్టీలు వర్షానికి తడిచిపోయి సుమారుగా రూ.30 వేల నుంచి రూ.40 వేల మిగతా 3వ పేజీలో

## ఆర్.బి కేల వద్ద సిద్ధం చేసిన రైతుల జాబితా



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : .దుగ్గిరాల మండలంలోని రైతు భరోసా కేంద్రాల వద్ద ఖరీఫ్ 20 23 పంట నమోదుకు సంబంధించి రైతుల జాబితాను సామాజిక తనిఖీ కోసం గురువారం నుండి ప్రదర్శించనున్నట్లు దుగ్గిరాల వ్యవసాయ అధికారి. పి. శిరీష తెలిపారు .రైతు పేరు, సర్వే నంబరు, విస్తీర్ణం పంట వెరైటీ మొదలగు వివరాలతో కూడిన జాబితా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఏదైనా పొరపాటు ఉంటే రైతులు ఈనెల 27వ తేదీ వరకు సరిచేసు కునే అవకాశం ఉందని రైతులు లిఖితపూర్వకంగా వ్యవసాయ సహాయకునికి తెలపాలని శిరీష కోరారు. సంబంధిత సరిచేసిన జాబితాను నవంబర్ 1న ఆర్బికేల వద్ద ప్రదర్శించడం జరుగుతుందన్నారు. సామాజిక. తనిఖీల గురించి ఆర్బికేల వద్ద గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి శిరీష తెలియజేశారు.

## శనివారం ఆలయాలు మూసివేత

**– పాక్షిక చంద్రగ్రహణం నేపథ్యంలో**



గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్ : జిల్లా వ్యాప్తంగా శని వారం పాక్షిక చంద్రగ్రహణం నేపద్యంలో ఆలయాలు శని వారం మధ్యాహ్నం నుంచి ఆది వారం ఉదయం వరకు మూత బడనున్నాయని పండితులు తెలుపుతున్నారు. ఆదివారం తెల్లవారుజామున ఆలయాలలో స్నపన,సంప్రోక్షణాది కార్యక్ర మాలు నిర్వహించిన పిదప నిత్య పూజలు చేస్తారని అర్చక స్వాములు తెలుపుతున్నారు.అనంతరమే ఆలయాల తలుపులు తెరిచి భక్తులకు దేవుని దర్శనం కల్పిస్తారని వెల్లడించారు.

## చంద్ర గ్రహణాన్ని ఈ రాశుల వారు చూడకూడదు

**– బ్రహ్మశ్రీ గుండెపూడి కాశీవిశ్వనాథ శాస్త్రి**



గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: పాక్షిక చంద్ర గ్రహణం శనివారం రాత్రి, 1.06 గంటలకు ప్రారంభ మైన చంద్ర గ్రహణం 2.22 నిల వరకు ఉంటుం దని బ్రహ్మశ్రీ గుండెపూడి కాశీవిశ్వనాథ శాస్త్రి తెలిపా రు. ఈ ఏడాది ఆశ్వయుజ శుక్ల పూర్ణిమ శనివారం రాత్రి అనగా 29వ తేదీ ప్రారంభ సమయంలో రాహుగ్రస్త ఖండగ్రాస సోమోపరాగ పాక్షిక చంద్రగ్రహణం ఏర్పడుతుందని, ఒక గంట 16 నిమిషాలు గ్రహణ సమయం ఉంటుదని శంకరశాస్త్రి తెలిపారు. అశ్వినీ నక్షత్రం,మేషరాశిలో ఏర్పడుతున్న నేపద్యంలో గ్రహణాన్ని అశ్వనీ భరణీ, కృత్తికా ఒకటవ పాదంలోని మేషరాశి వారు చూడకూడదన్నారు. కుంభం,వృశ్చికం, కర్కాటకం,మిథునం రాశుల వారికి శుభమని,తుల, ధనస్సు, సింహం,మీన రాశుల వారికి మధ్యమని మేషం,వృషభం, కన్య, మకరం రాశుల వారికి అరిష్టమని "నేటి దిన పత్రిక సూర్య" ప్రతినిధికి వివరించారు.

**దోష పరిహారానికి...**

గ్రహణ దోషమున్నపై నక్షత్రములవారు ఆదివారం ఉదయం మినుములు 1.1/4 కేజి, బియ్యం 1.1/4 కేజీ, వెండినాగ పడగను, వెండి చంద్రబింబమును, పాలు, తెల్లనివస్త్రం బ్రాహ్మణ పండితులకు దానం ఇచ్చి గ్రహణ పరిహారం చేసుకోవాలని శాస్త్రవచనంగా చెప్పబడి ఉందన్నారు.అలానే రాత్రి 7 గంటలలోపు భోజనాలు ముగించాలని గ్రహణసమయంలో ఏమి తినరాదని శాస్త్రాలు చెబుతున్నాయాన్నారు.గర్భిణీ స్త్రీలు రాత్రి 11.00 నుంచి 4.00 వరకు కదలకుండా పడుకోవడం మంచిదిని శంకర శాస్త్రి సూచించారు.

## 15 లక్షల 35 వేల విలువచేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కత్తెర సురేష్ కుమార్

తాడికొండ మేజర్ న్యూస్: బాధితులను ఆదుకో వడం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటారని తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ చెప్పారు గురువారం ఆయన తన కార్యాలయంలో నియోజకవర్గంలోని పదిమందికి 15 లక్షల 35 వేల విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎప్పుడు కూడా ప్రజల ను పట్టించుకోలేదని వారి పాలనలో సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేస్తే తిప్పించుకోవడం తప్ప ఏమి చేయలేదన్నారు అదే జగన్మోహన్ రెడ్డి



బాధితులు దరఖాస్తు చేసుకున్న వెంటనే లక్షలాది రూపాయలు విడుదల చేశారని చెప్పారు దరఖాస్తు దారులు అన్ని ఆధారాలను సమర్పిస్తే వెనువెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ ను రిలీజ్ చేస్తున్నారని చెప్పారు ఇటువంటి ముఖ్యమంత్రిని తిరిగి గెలిపిం చుకోవా ల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు చెక్కులు అందుకున్న వారిలో నియోజ కవర్గంలోని నాలుగు మండలాల కు చెందిన నేలకుది రఘు పతమ్మ ఏరువా కోటేశ్వరమ్మ బి రామకోటమ్మ పి భవాని షేక్ ఖాజావలి మణికాంత్ రెడ్డి రాధాకుమారి వెంకట్రావు అద్దేపల్లి కోటే శ్వరరావు ఎస్ తిరుమలరెడ్డి ఉన్నారు.

## పిఐఓపై జరిమానా విధించాలి...యాక్టివిస్టులకు భద్రత కల్పించాలి

**ఆర్టీఐ పై సదస్సులు నిర్వహించాలి - ఫోరమ్ ఫర్ ఆర్టీఐ డిమాండ్**

తుళ్లూరు మేజర్ న్యూస్ : ఫోరమ్ ఫర్ ఆర్టీఐ నేషనల్ సమ్మిట్కు ముఖ్య అతిథిగా హాజరైన రాష్టసమాచార కమిషనర్ ఉల్చాల హరి ప్రసాద్ రెడ్డి సమక్షంలో 10 తీర్మానాలు ఆమోదించ బడ్డాయని జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ గురువారం రాజధాని అమరావతిలో విడుదల చేసారు. పిఐఓలకు జరిమానా విధించాలని, ఆర్టీఐ సదస్సులు నిర్వహిలన్న ప్రధాన డిమాండ్గా చెప్పారు. యాక్టి విస్తులకు భద్రతకు, భౌతిక దాడుల నుండి, వీధింపుల నుండి, రక్షణ కోసం 33086 ను అమలు చేయాలని, మేరకు కమిషన్ కార్యాలయాలు చర్యలు తీసుకోవాలిఅన్నారు ఆమోదించిన తీర్మానాలు రాష్ట్రాల గవర్నర్ లకు, కేంద్ర, రాష్ట్రముల మంత్రులు, ఎంపీలు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కలెక్టర్లు, ఎస్పీలకు పంప నున్నామని ఆయన వివరించారు.

## లలితాపీఠంలో ఘనంగా ముగిసిన శ్రీదేవీ నవరాత్రులు



గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: గుంటూరు చౌడవారంలోని శ్రీ లలితాపీఠంలో వ్యవస్థాప కులు, శ్రీవిద్యోపాసకులు శ్రీశ్రీశ్రీ మేళ్లచెరువు సుబ్రహ్మణ్య శర్మ (శర్మాజీ) ఆధ్వర్యంలో జరిగిన శ్రీదేవీ నవరాత్రోత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా దివ్యమైన అలంకారాలతో తొమ్మిది రూపాలలో ప్రతిరోజు ప్రత్యేక పూజలతో అమ్మవారిని భక్తులు సేవించు కుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. నిత్యం శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారి మూల విరాట్ కు అభిషేకాలు, పూజలు, హారతులు శాస్త్రోక్తంగా జరిగాయి. ఆలయ ప్రాంగణంలో జరిగిన హోమ పూర్ణాహుతి అనంతరం పీఠాధిపతి మేళ్లచెరువు సుబ్రహ్మణ్య శర్మాజీ లోకపావని ఆవిర్భావ నేపథ్యం,నవరాత్రుల విశిష్ఠతను భక్తులకు వివరించారు. శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారి కరుణతో ఈతి బాధల నుంచి విముక్తి పొంది అన్నిటా విజయాలు చేకూరి ఆయురారోగ్యాలతో విరాజిల్లాలని అనుగ్రహ భాషణం చేశారు. సాయంత్రం జరిగిన రథత్సవంలో శర్మాజి శిష్య బృందం,స్థానిక భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెనుమాకలో రిక్షా కార్మికులకు 10 ప్లాట్ ఫామ్ రిక్షాలు అందచేత

తాడేపల్లి మేజర్ న్యూస్ : మంగళగిరి తాడేపల్లి నగరపాలకు సంస్థ పరిధిలోని పెనుమాకలో 10 మంది రిక్షా కార్మికుల కు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్,తాడేపల్లి మండల తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కొల్లి శేషుల సంయు క్త సహకారంతో గురువారం పెనుమాక గ్రామ టీడీపీ కార్యాలయం వద్ద 10 మందికి ప్లాట్ ఫామ్ రిక్షాలు, అందజేశారు. బాణావత్ రాములునాయక్, ఉప్పుతలసాంబయ్య,గరిక వెంకయ్య,కుంభా ప్రసా దరావు, చేజర్ల జనార్ధనరావు,భూక్యా శ్రీను నాయక్, నేనావత్ గున్నా నాయక్,బాణావత్ బిక్షా నాయక్, మాలావత్ వెంకటేశ్వరరావు, కత్తి రాం బాబులకు ప్లాట్ ఫామ్ రిక్షాలు, అందజేశారు. వీరంతా నారా లోకేష్ కి అర్జీల రూపంలో విన్నవిం చుకోగా స్పందించిన నారా లోకేష్,తాడేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమరా సుబ్బారావు,మంగళగిరి నియోజకవర్గ టిడిపి పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ ,గ్రామ అధ్యక్షులు పాలెపు వీరేంద్రనాద్(బాబి) చేతుల మీదుగా ప్లాట్ ఫారం రిక్షాలు, అంద జేయించారు. రిక్షా కార్మికులు తమకు ఉచితంగా ప్లాట్ ఫాం రిక్షాలు అందజేయడం పట్ల నారా లోకేష్ కి తెలుగుదేశం పార్టీ నాయకులకు లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భగా తాడేపల్లి మండల టిడిపి అధ్యక్షులు అమరా సుబ్బారావు మాట్లాడుతూ అధికారంలో లేనప్పటికీ మంగళగిరి నియోజకవర్గంలో పేద బడుగు బలహీన వర్గాలకు నారా లోకేష్ అండగా ఉన్నారని అన్నారు. చంద్ర బాబుని అక్రమంగా కేసులో ఇరికించి అరెస్టు చేయ డం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాల ను ప్రజలకు వివరిస్తామన్నారు. వైసిపి ప్రభుత్వం చంద్రబాబుకు భయపడి అక్రమ కేసు లో ఇరికించారని అన్నారు. చంద్రబాబును అరెస్టు చేసి 47 రోజులవుతున్న ఒక్క ఆధారం కూడా చూపలే దని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం జన సేన పార్టీల సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ పరిశీలి కులు ముమ్మిడి సత్యనారాయణ, మంగళగిరి నియోజకవర్గ మైనారి టీ సెల్ ఉపాధ్యక్షులు పఠాన్ జానీ ఖాన్,మన్నవ అప్పాజీ,కర్పూరపు నాగేంద్రం, తెనాలి మాణిక్యం, కోటా స్వర్ణలత,తరిగోపుల లక్ష్మీ ప్రసన్న,కోటా పృథ్వీ, బాణావత్ నాగరాజునాయక్ (బుజ్జి), బాణా వత్. రాములు నాయక్,షేక్ ఖాదర్, బొక్కా కాట య్య,బొక్కా లవకుశ, రావూరి సాంబ య్య, భూక్యా సేవా నాయక్, మన్నవ ఫణి, అందే బాబూరావు, భూక్యా సైదులు నాయక్ పాల్గొన్నారు.

## కార్గో ఆదాయం పెంచడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి : అజిత కుమారి

పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : కార్గో డోర్ డెలివరీ మాసోత్సవాలు ఈనెల 26 నుండి నవంబర్ 25 వరకు డోర్ డెలివరీ మాసోత్సవాలు నిర్వహించ నున్నారు. సందర్భంగా పొన్నూరు డిపో నందు గేట్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో డీఎం అజిత కుమారి సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ఆర్టీసీ ఎండి ఆదేశాల మేరకు పొన్నూరు డిపో సిబ్బంది ఈ డోర్ డెలివరీ మాసొత్సవం జరిపారు. ప్రతి ఒక్కరు కనీసం నాలుగు డోర్ డెలివరీలు తమ మిత్రుల ద్వారా, బంధువుల ద్వారా కాని బుక్ చేయించి ఒక డోర్ డెలివరీని, వారి వద్ద నుండి రిసీవ్ చేయించుకునే



విధంగా సిబ్బంది ప్రయత్నం చేయాలని కోరారు. సంస్థకు కార్గో ఆదాయము చాలా ముఖ్యమని కావున ప్రతి ఒక్కరూ న వా క రిం చా ల ని ఆయన కోరారు. డోర్ డెలివరీ గురించి కరపత్రా లను ము ద్రించి ప్రజల్లో విస్తృ తంగా ప్రచారం చేయడం జరిగింది. ఇంకా ఈ సమా వేశంలో, ఎస్టిఐ, యూని యన్ నాయకులు, కార్గో డిఎంఈ గ్యారేజ్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# గడప-గడపకి మన ప్రభుత్వానికి 180రోజులు

**ఇంటింటిని టచ్ చేస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు**

**ప్రతి పని తనది అని జీవి చెప్పుకోవడం హాస్యాస్పదం**



వినుకొండ మేజర్ న్యూస్ : గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమం 180వ రోజులో భాగంగా పట్టణంలోని ఓబయ్య కాలనీ సచివాలయం పరిధిలోని 23 వార్డు (కోటనాల్ల బజార్)లో గడప-గడపకి మన ప్రభుత్వం అంటూ పట్టణ, సచివాలయం స్థాయి ఉద్యోగులను వెంటపెట్టుకొని ప్రతీ గడపని సందర్శిస్తున్న సందర్భంగా ప్రతీ కుటుంబ సభ్యుడు జగనన్న ప్రభుత్వంలో, మీ ఆధ్వర్యంలో మాకు అర్హత ఉన్నంత వరకు అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయని, మా పేద కుటుంబాలకి ఆర్థిక సహాయం ఎంతో మేలు చేస్తుందని వార్డు ప్రజలు వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు కి విన్నవించుకోవడం జరిగినది. వార్డులో జగనన్న నవరత్నాల పథకాలలో భాగంగా అర్హత ఉన్న పేద వాళ్లందరికీ ఇళ్ళు పథకం కింద ఇళ్ళు లేని పేదవాళ్ళకి సొంత ఇంటి కళ మీవల్లనే సాధ్యం అవుతుందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. వార్డు ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ తాను నియోజకవర్గంలో పూర్తి చేసిన ప్రతి పనిని జీవి ఆంజనేయులు చేశానని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.కేవలం 60 లక్షల రూపాయలతో వినుకొండ పట్టణ త్రాగు నీటి సమస్యను తీర్చలేని అసమర్ధుడైన నువ్వు వినుకొండని అభివృద్ధి చేశావంటే ప్రజలు ఎలా నమ్ముతారని అన్నారు. 10 సంవత్సరాలు వినుకొండ శాసనసభ్యునిగా ప్రజలు అవకాశం కల్పిస్తే వినుకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధికి ఆమడ దూరంగా నిలిపి కమీషన్లు కోసం అభివృద్ధి పనులు వాయిదా వేసింది మీరు కాదా? అని ప్రశ్నించారు. వినుకొండ ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలనీ చూస్తుంటే ప్రతి దానికి కోర్టుకి వెళ్ళి, ఈ జి వి ఆంజనేయులు అభివృద్ధి అవ్వకుండా అడ్డుకుంటున్నాడని, తన హయాంలో అభివృద్ధి చేయలేకపోయినా మనం చేస్తున్న పనులకి అడ్డుగా నిలబడుతున్నాడని అన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే చంద్రబాబు నాయకుడు గతంలో ఒక రాక్షసుడిగా మారి రాష్ట్రంలో అరాచకం సృష్టించి కార్యకర్తలను రెచ్చగొట్టి పోలీసులపైనే దాడి చేయించడమే కాకుండా, ప్రభుత్వం కక్ష సాధిస్తోందనే తప్పుడు ప్రచారం చేసే ప్రయత్నం చేసాడని అన్నారు.

# జగన్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంది

(మొదటి పేజీ తరువాయి)

వరకు నష్టం వాటిల్లుతుందని అందుకోసం షెడ్లను ఏర్పాటు చేయమని కోరారు.అనంతరం రైతులు వర్షం లేక పొలాలు బీడులుగా మారుతున్నాయని నీటిని విడుదల చేయాలని, మోటార్లు కాలిపోతున్నాయన్నారు. అనంతరం కొలకలూరి మీదగా నందివేలుగు చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన కిస్సాన్ రైతు సద్దనును వీక్షించారు.అక్కడ నుంచి నందివేలుగు మీదగా కంచర్లపాలెం,కటేవరం, తెనాలి చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పరిపాలన మెచ్చి దమ్ముగా ధైర్యంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలంతా ఒక తాటిపైకి వచ్చారన్నారు.ఈ సామాజిక సాధికార బస్సు యాత్ర ద్వారా సామాజిక ధర్మాన్ని ఏ విధంగా జగన్మోహన్ రెడ్డి పాటించారో వివరిస్తామన్నారు.ఆయన పాలన నచ్చి జగన్మోహన్ రెడ్డి వెంటే ఉంటామని ఊరు వాడా చెబుతుందన్నారు.సామాజికంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలకు ఎంపీ,ఎమ్మెల్సీ,మంత్రి పదవులు ఇచ్చారన్నారు. చంద్రబాబు 40 ఏళ్ల నుంచి చేసిన పాపాలు బయటపడ్డాయని చంద్రబాబు పాపం పండిందన్నారు.నిజం గెలిచింది కాబట్టే చంద్రబాబు జైలు కెళ్లారని చంద్రబాబు కోసం భువనేశ్వరి యాత్ర చేస్తుందని రెండు ఎకరాలతో రెండు వేల కోట్లు ఎలా సంపాదించారో భువనేశ్వరి చెప్పాలన్నారు.రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమలపు సురేష్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని ఎస్సీ,ఎస్టీ,బీసీలంతా సంతోషంగా ఉన్నారన్నారు.మూడున్నర కోట్ల ప్రజల సాధికారతను ప్రభుత్వం ఏ విధంగా అందించిందో యాత్రలో చెబుతామన్నారు.జగనన్న చల్లని దీవెనలతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తిరిగి మరల జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలన్నారు. రిమాండ్ ఖైదీ చంద్రబాబు కోసం నిజం గెలవాలని యాత్ర చేస్తున్నారని,వారి వ్యాపారాల కోసం,అవినీతి నుండి బయట పడేందుకు భువనేశ్వరి యాత్ర చేస్తున్నారన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులతో పవన్ కళ్యాణ్ ఇంగ్లీష్ మాట్లాడగలరా అని ఛాలెంజ్ చేస్తున్నానన్నారు.ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని జిల్లాలో ఎక్కడ లేని అభివృద్ధి తెనాలిలో ఉందన్నారు.కార్యక్రమంలో ఎమ్మెల్సీ,వైయస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్యవరప్రసాద్,రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్యరామి రెడ్డి, మర్రి రాజశేఖర్,ఉమ్మడి గుంటూరు జిల్లా ఛైర్ పర్సన్ కత్తెర హెని క్రిస్టినా, ఎమ్మెల్యే ముస్తఫా,ఎమ్మెల్సీ పోతుల సునీత,పోతుల సురేష్,వైసీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్,రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మూరి కనకరావు,కొల్లిపర, మంగళగిరి, తెనాలి నియోజకవర్గ వైసీపీ కార్యకర్తల పాల్గొన్నారు.

# కొడాలి ఒక్కసారి జగన్ ఆస్తుల చిట్టా చదివితే బాగుంటుంది : కోవెలమూడి రవీంద్ర (నానీ)

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఏపీలో బూతుల మంత్రిగా కొడాలి ప్రసిద్దిచెందారు.టీడీపీ అధినేత చంద్రబాబుకి మద్దతుగా నిజం గెలవాలి కార్యక్రమంతో భువనేశ్వరి చేపట్టనున్న బస్సు యాత్రను ఉద్దేశించి చేసిన నాని చేసిన వ్యాఖ్యలను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నానీ) ఖండించారు. బుధవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి మాతృభాషగా ఉన్న తెలుగుకి తెగులొచ్చిందా? అన్నట్లుగా వైసీపీ నాయకుల భాష తీరు తయారయ్యింది. ముఖ్యంగా గుడివాడ నియోజకవర్గం వైసీపీ నేత కొడాలి నాని భాష పై ఇప్పటికే రాజకీయ పార్టీల నేతలే కాదు ప్రజా సంఘాలు కూడా పలు అభ్యంతరాలు తెలిపారు. అయినా ఆయన మాట తీరులో ఎటువంటి మార్పు లేదు. అందుకే ఏపీలో బూతుల మంత్రిగా కొడాలి ప్రసిద్దిచెందారని కోవెలమూడి రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. భువనేశ్వరి చేపట్టనున్న బస్సు యాత్రను ఉద్దేశించి చేసిన నాని చేసిన వ్యాఖ్యలు ఆ పార్టీ నేతల బూతుల నైజాని బయట



పడ్డాయి. జగన్ జైల్లో ఉన్నప్పుడు పాదయాత్రల పేరుతో వైసీపీ పార్టీని నడిపించింది షర్మిలా, విజయమ్మ కదా? వారు ఆడవారు కాదా? లేక మీరన్నట్లు మీ పార్టీలలో మగవాళ్ళు లేరా? అని కోవెలమూడి రవీంద్ర ప్రశ్నించారు. అవినీతి ఆరోపణలతో చంద్రబాబుని అరెస్టు చేసిన వైసీపీ ప్రభుత్వం, జగన్ మీద ఉన్న అవినీతి కేసుల లిస్ట్ ఒక్కసారి చూసుకోవాలని, ఛార్జ్ షీట్లో నమోదు చేసిన జగన్ అవినీతి ఆదాయాల చిట్టా పొద్దు ప్రజల ముందు ఉంచాలని కోవెలమూడి డిమాండ్ చేశారు.

# తరుగు పేరుతో పక్కా దగా.!

(మొదటి పేజీ తరువాయి)

కలపడం మూలంగా అతుకు వేసిన చోట తెలుపురాకుండా ఉంటుంది. కానీ ఈ ప్రాంతంలో బంగారు నగల తయారీలో రాగి, వెండి శాతంఅధికంగాఉంటుందని విమర్శలున్నాయి. ఏరోజుకు ఆరోజు బొంబాయి నుంచి వచ్చే బంగారం ధర, అర్నమెంట్ ధర ప్రకారం బంగారం విక్రయాలు జరగాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ బొంబాయి రేటుకంటే తక్కువ రేటుకే బంగారం విక్రయి స్తారు. కారణం కల్తీ ఎక్కువగా ఉంటుందని సమాచారం. ఈ ప్రాంతంలో తయారు చేసిన ఆభరణాలలో 80 శాతానికి మించి బంగారం ఫిట్‌నెస్ ఉండడం లేదని ప్రజలు చెబుతున్నారు. 18 క్యారెట్లు మాత్రమే ఇస్తున్నారని కొంతమంది మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా బంగారంలో రాగిశాతం ఎక్కువ కలుపుతున్నారు. దాంతో ప్రజలు మోసపోతున్నారు.

**68 శాతమే బంగారం**

ఇటీవల కొంతమంది మహిళలు తమ బంగార వస్తువును కరిగించి మరో వస్తువును తయారు చేయించుకోవడం ఈ ప్రాంతంలో ఆనువాయితీగా మారింది.. ఇందుకోసం కోసం బంగారం కరిగించే వ్యక్తుల వద్దకు వెళుతున్నారు. ముఖ్యంగా బంగారం తయారీ పనుల్లో పేరుగాంచిన కంసాలి మాత్రమే అందులో ఉన్న లోపాలను వెంటనే గుర్తిస్తారు. బాపట్ల, పల్నాడు ప్రాంతాల్లో కొంతమంది మహిళలు పాత బంగారాన్ని కరిగించి కొత్త వస్తువులు తయారు చేయించేందుకు. కంసాలి వద్దకు వెళ్లగా ఆ వస్తువును చూసి కంసాలి ఆశ్చర్యపోయాడు. ఎందుకంటే అందులో 70 శాతంకు మించి బంగారం లేదు. ఆ వస్తువును విజయవాడ హాల్‌మార్క్ సెంటర్‌కు పంపి తనిఖీ చేయించగా 4 గ్రాముల బంగారంలో బంగారం శాతం 68.12రాగా, రాగి శాతం 16.47, వెండి శాతం 15.23 మాత్రమే ఉంది. దీంతో పాత బంగారాన్ని కలిగించిన మహిళలు తీవ్ర మనస్తాపానికి గురైనట్టు తెలిసింది గతంలో ఆ వస్తువును విక్రయించిన వ్యాపారి రసీదు ఇవ్వకపోవడంతో ఆ వ్యాపారిని ప్రశ్నించే అవకాశం లేకుండాపోయింది.

**నగల తయారీలో తరుగు పేరుతో మోసం**

నగల తయారీలో తరుగు పేరుతో ప్రధానంగా మోసం జరుగుతుంది. పాత నగలు తీసుకువెళ్లి వ్యాపారికి ఇచ్చినప్పుడు అందులో 10 నుంచి 20 శాతం తరుగుతీసి 80 శాతం బంగారానికే లెక్క కడుతున్నారు. అలాగే కొత్తగా 10 గ్రాముల బంగారం వస్తువు కొనుగోలు చేసినప్పుడు అందులో నగ తయారీ సమయంలో బంగారం వృథాగా పోతుందని, తరుగు ఉంటుందని, 9 గ్రాములే లెక్కకట్టి ఇస్తున్నారు. ఇది చిన్న చిన్న దుకాణాలు మొదలు, కార్పొరేట్ దుకాణాల వరకు ఇదే పథకం ఉన్నప్పటికీ ఇక్కడే బంగారం తరుగులో మోసం జరుగుతోందని గుర్తించాలి. ప్రధానంగా బంగారు నగలలో బంగారం శాతం తక్కువగా ఉండి, రాగి శాతం ప్రమాణాలకు మించి ఉంటుందనే అనుమానాలు ఉన్నాయి. అయితే తక్షణం నాణ్యత పరీక్షించుకోవడానికి సరైన హాల్‌మార్క్ నిర్ధారిత కేంద్రం లేనందున, బంగారం ప్రమాణం నిర్ణయించలేకపోతున్నారు. కొంతమంది వ్యాపారులు ప్రయివేట్ హాల్‌మార్క్ రసీదులు ఇచ్చినప్పటికీ ఆ హాల్‌మార్క్ సెంటర్లో కూడా వ్యాపారులు చెప్పిన బంగారం శాతం నమోదు చేసి ఇస్తున్నారనే ప్రచారం కూడా ఉంది. హాల్‌మార్క్ సెంటర్లలో కూడా అక్రమాలు జరుగుతున్నాయనే ప్రచారం ఉంది. కొంతమంది వ్యాపారులు సిండికేట్ మారి బంగారం కొనుగోలు దారులను దగా చేస్తున్నారు గుంటూరు, తెనాలి, నరసరావుపేట, చిలకలూరిపేట, సత్తెనపల్లి వంటి పట్టణాల్లో కొంతమందిబడా బంగారం వ్యాపారులు సిండికేట్‌గా మారి వ్యాపారం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎక్కడ ఎవ్వరికి ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కారం పేరుతో అందరూ కలిసి వెళ్తారు. ఏ ఎండకు ఆ గొడుగు పట్టిన చందంగా ఇక్కడి వ్యాపారులు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి జై కొడుతున్నారు. దాంతో తమ చీకటి వ్యాపారానికి రాచబాట వేసుకుంటున్నారు. ప్రధానంగా ఇతర వృత్తులకు చెందిన వ్యాపారులు ఈ వ్యాపారంలో అడుగుపెట్టి కల్తీమయం చేశారని, కుల వృత్తిపైనే ఆధారపడి జీవనోపాధి పొందుతున్న వృత్తిదారులు అంటున్నారు. బంగారం వృత్తిదారులు లక్షలు పెట్టుబడి పెట్టే స్థోమతలేక, భారీ భవనాలు, సెట్టింగులు, ప్రచారం, వినియోగదారులకు అప్పులు పెట్టే ఆర్థిక వెసులుబాటులేకపోవడంతో చితికిపోతున్నారు. బడా వ్యాపారుల వద్ద కూలీలుగా మారుతున్నారు. ఈ వ్యాపారంలో కల్తీచేసే కొంతమంది కోటీశ్వర్లు నమ్మకంగా వ్యాపారం చేసే కొంతమంది వ్యాపారులు దివాలా తీసిన వారు లేకపోలేదు. కొంతమంది చిరువ్యాపారులు వ్యాపారనమ్మకంతోనే గుంటూరు, తెనాలి వంటి పట్టణాల్లో బంగారం అమ్మకాలకు గిరాకీ ఉందని చెప్పుకతప్పదు

**తూకం ఏదైనా.. మోసం అదే తీరు**

గుంటూరుకు చెందిన కొందరు స్థానికంగా ఒక బంగారు దుకాణంలో ఆభరణాలు కొనుగోలు చేశారు. కొనుగోలు సమయంలో సంబంధిత ఆభరణాలలో బంగారు, రాగి శాతాలను దుకాణం వారు సూచించిన విధంగా ధరను చెల్లించారు. దుకాణం వారు చెప్పినట్లు ఆభరణాలలో బంగారు, రాగి శాతం కచ్చితంగా ఉన్నాయా? లేదా? అని పరీక్ష చేయిస్తే బిల్లులో ఇచ్చిన దానికంటే రాగి శాతం పెరిగి బంగారం తక్కువగా ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఈ విషయాన్ని నిఘా విభాగం అధికారులకు ఫిర్యాదు చేసి సంబంధిత దుకాణంపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలా కొనుగోలు దారులు నిత్యం మోసపోతున్న సంఘటనలు ఉమ్మడి గుంటూరు జిల్లాలో సాధారణంగా మారాయి. అవగాహన లేకపోవడంతో ఈ మోసాలు బహిర్గతం కావడం లేదు.

**కాటాలను మిల్లీగ్రాముల నుంచి పరీక్షించే యంత్రం**

గుంటూరు నగరంతో పాటు ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పట్టణాల్లో బంగారం దుకాణాలు ఉన్నాయి. సాంకేతిక పరిజ్ఞానంతో ఆధునిక తూనికలు-కొలతలు యంత్రాలు అందుబాటులోకి వచ్చినా కొందరు దుకాణదారులు ఇప్పటికీ మోసం చేస్తూనే ఉన్నారు. బంగారం గ్రాము ధర రూ.5వేలకుపైగా ఉండటంతో వినియోగదారులు పెద్దఎత్తున నష్టపోతున్నారు. తూకాల్లో మోసాలు తగ్గినా ఆభరణాల తయారీలో వాడే బంగారం నాణ్యత, రాగి శాతం, రాళ్ల బరువు, తరుగు తదితర అంశాల్లో మోసాలు జరుగుతూనే ఉన్నాయి. ఐటీ ఇంజినీరుకు అనుమానం రావడంతో పరీక్ష చేయించగా రాగి, బంగారం బరువు ఎంత ఉందో కచ్చితంగా తేలింది. ఈమేరకు బిల్లుల్లో పేర్కొన్న వివరాలు సరిపోల్చి మోసం జరిగిందని గుర్తించి ఫిర్యాదు చేశారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి కొనుగోలు చేసే వారికి అవగాహన లేకపోవడంతో ఇప్పటికీ నష్టపోతూనే ఉన్నారు. తూకం విషయమై తూనికలు, కొలతలు శాఖ ఆకస్మిక తనిఖీలు, రెగ్యులర్‌గా తూకం యంత్రాలను పరిశీలించడం ద్వారా తూకం మోసాలకు అడ్డుకట్ట పడింది. ఏడాది కాలంలో బంగారం దుకాణాల్లో వివిధ అంశాల్లో లోపాలు గుర్తించి 34 కేసులు నమోదు చేసి రూ.3.48 లక్షలు అపరాధ రుసుం విధించారు. అదేవిధంగా బంగారం దుకాణాల్లో 920 కాటాలను పరిశీలించి సరిచేశారు.

**బిల్లులు లేకుండా విక్రయాలు..**

బంగారం కొనుగోలు చేసే క్రమంలో వినియోగదారులు వారికి సమీపంలోని పట్టణాల్లోని దుకాణాల్లో కొనుగోలు చేస్తున్నారు. కొందరైతే పన్నులు చెల్లించకుండా కొంత తగ్గుతుందన్న ఉద్దేశంతో స్థానిక దుకాణాల్లో బిల్లులు లేకుండా కొనుగోలు చేస్తున్నారు. ఈక్రమంలో వ్యాపారులు కొనుగోలుదారులను సులభంగా మోసం చేస్తున్నారు. 22 క్యారెట్ స్వచ్ఛతతో ఉన్న బంగారం ఇస్తున్నామని వ్యాపారులు చెప్పి ఆమేరకు సొమ్ము వసూలు చేస్తున్నారు. అయితే ఇది 18 నుంచి 22 క్యారెట్ల మధ్య స్వచ్ఛత ఉన్నట్లు పలు సందర్భాల్లో తనిఖీ అధికారులు గుర్తించి దుకాణదారులపై కేసులు నమోదు చేస్తున్నారు. అయితే నగరాలు, పెద్ద పట్టణాల్లో ఆకస్మిక తనిఖీలు జరుగుతున్నా వినుకొండ, మాచర్ల, రేపల్లె, చిలకలూరిపేట వంటి పట్టణాల్లో తరచూ తనిఖీలు జరగడం లేదు. బంగారం ఆభరణాలు తయారు చేసే క్రమంలో కలుపుతున్న మిశ్రమాలు కూడా బిల్లుల్లో సక్రమంగా నమోదు చేయడం లేదు. బంగారం పరిమాణం ఎక్కువగా చూపి, రాగి, ఇతర మిశ్రమాల పరిమాణం తక్కువగా చూపి వ్యాపారులు ఎక్కువగా మోసం చేస్తున్నారు. ఒక గ్రాము బంగారం తేడా వస్తే వినియోగదారులు రూ. 5వేలకుపైగా మోసపోతున్నారు. ఇప్పటికైనా కొనుగోలుదారులు బిల్లులో సూచించిన విధంగా బంగారం, ఇతర మిశ్రమాల బరువు కచ్చితంగా ఉన్నాయా? లేదా? అని సరిచూసుకుని నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తూనికలు, కొలతలు శాఖ అధికారులు సూచిస్తున్నారు. ఒక మిల్లీగ్రాము బరువు కూడా కచ్చితంగా కాటాలు తూచే విధంగా నిబంధన అమలులో ఉంది. ఇది బంగారం దుకాణాల్లో కచ్చితంగా అమలుచేయాలి.

**అప్రమత్తంగా ఉండాలి**

ఒక మిల్లీగ్రాము బరువు కూడా తూచే యంత్రాలను కచ్చితంగా వాడుతున్నారో లేదో పరిశీలించాలి. మనం కొనుగోలు చేసే ఆభరణంలో రాళ్ల బరువు, నికరమైన బంగారం బరువు కచ్చితంగా తెలుసుకోవాలి. రాళ్లకు చెల్లించే సొమ్ము తక్కువగా బంగారం ధర ఎక్కువగా ఉన్నందున రాళ్ల బరువు బంగారంలో కలిపేఅవకాశమున్నందున రెండింటిబరువుకచ్చితంగా తెలుసుకోవాలి. బిల్లులో నమోదుచేసిన బరువు మేరకు ఆభరణం ఉందాలేదాచూసుకోవాలి. మనం కొనుగోలు చేసే బంగారం స్వచ్ఛత 24 క్యారెట్ నుంచి 18 క్యారెట్లలో ఏ నాణ్యత కలిగి ఉందో నిర్ధారించుకోవాలి. ఇందుకు యంత్రాలు కూడా అందుబాటులో ఉన్నాయి. తక్కువకు వస్తుందని, మనకు తెలిసినవారే అని జాగ్రత్తలు తీసుకోకుండా బంగారం కొనుగోలు చేయడం మంచిది కాదు.

## ఆర్.బి కేల వద్ద రైతుల జాబితా సిద్ధం



గుంటూరు రూరల్ ,మేజర్ న్యూస్ : మండలంలోని రైతు భరోసా కేంద్రాల వద్ద ఖరీఫ్ 2023 పంట నమోదుకు సంబంధించి రైతుల జాబితాను సామాజిక తనిఖీ కోసం గురువారం నుండి ప్రదర్శించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు .రైతు పేరు, సర్వే నంబరు, విస్తీర్ణం పంట, పంట రకం మొదలగు వివరాలతో కూడిన జాబితా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.ఏదైనా పొరపాటు ఉంటే రైతులు ఈనెల 27వ తేదీ వరకు సరిచేసుకునే అవకాశం ఉందని చెప్పారు. రైతులు లిఖితపూర్వకంగా వ్యవసాయ సహాయకునికి తెలపాలని కోరారు. సంబంధిత సరిచేసిన జాబితా ను నవంబర్ 1న ఆర్.బి.కేల వద్ద ప్రదర్శించడం జరుగుతుందన్నారు. సామాజిక తనిఖీల గురించి ఆర్బికేల వద్ద గ్రామసభ నిర్వహించడం జరుగు తుందని మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు. బుడంపాడులో జరిగిన కార్యక్రమంలో విఏఏ భార్గవి, వీఆర్వో కోటేశ్వరరావు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదెమ్మ దశ దినకర్మ



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు రూరల్ మండలం లాలుపురం గ్రామానికి చెందిన గంధం ఆదెమ్మ దశదినకర్మ గురువారం కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదెమ్మ మనుమడు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు గంధం సురేష్ ను టిడిపి ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్ ఛార్జ్ బి రామాంజనేయులు, జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ తదితరులు పరామర్శించారు. ఆదెమ్మ చిత్రపటానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కల్లూరి శ్రీనివాసరావు, అల్లం సాంబశివరావు, లీలా కృష్ణ, కడియాల అప్పారావు, జనసేన నాయకులు జెట్టి కోటేశ్వరరావు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వివిఐటిలో నరకాసుర చిత్ర బృందం సందడి



పెదకాకాని మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నంబూరు గ్రామంలో గల వివిఐటి కళాశాల నందు నవంబర్ 3న విడుదల కానున్న నరకాసుర చిత్ర బృందం గురువారం సందడి చేసింది ఈ సందర్భంగా చిత్ర కథానాయకుడు రక్షిత్ అట్లూరి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా చిత్రం రూపొందించడం జరిగిందని యాక్షన్ ఎమోషనల్ సెంటిమెంట్లతో మేళవించబడిందని అన్నారు మంచి కుటుంబ చిత్రాలు తీసి ప్రేక్షకుల ఆదరణ పొందటానికి ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన తెలిపారు చిత్ర బంధాన్ని కళాశాల వై మల్లికార్జునెడ్డి సత్కరించారు అనంతరం కళాకారులు విద్యార్థులతో సెల్ఫీలు దిగి సందడి చేశారు

# రీరంగపురం ఛానల్ ఆయకట్ట రైతులను తక్షణం ఆదుకోవాలి : షేక్ మస్తాన్ వలి



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : ఖరీఫ్ సీజన్ మధ్యలోనే వ్యవసాయానికి సాగు నీరు అందక పోవటం ప్రభుత్వ అనాలోచిత పాలనను తెలియ జేస్తుందని, తక్షణం శ్రీ రంగపురం ఆయ కట్టుకు నీరందించి, ఎండుతున్న పైరులకు జీవం పోసి ముఖ్యంగా కౌలు రైతులను ఆదుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జక్కా శ్రీనివాస్ ఆధ్వర్యంలో పొన్నూరు నియోజకవర్గ పరిధిలోని కట్టెంపూడి, తాళ్లపాలెం గ్రామాలను సందర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నీరందక ఎండుతున్న వరి, జామ, బొప్పాయి పొలాలను సందర్శించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా షేక్ మస్తాన్ వలి మాట్లాడుతూ జగన్ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుతం అసమర్ధ నిర్ణయాలతో రైతుల పరిస్థితి ఆత్మహత్యాసదృశ యంగా మారిందని, ముఖ్యంగా కౌలు రైతులు పంటకు నీరందక తీవ్ర నిరుత్సాహంతో ఉన్నారని, వారిని తక్షణం ఆదుకోవాలని కోరారు. పొన్నూరు నియోజకవర్గ ఇంచార్జి రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి జక్కా శ్రీనివాస్ మాట్లాడుతూ "శ్రీ రంగపురం ఛానల్ రైతులు ఎదుర్కుంటున్న నీటి కొరతను తీర్చి, రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు, మంగళగిరి ఇంచార్జి షేక్ సలీం, పొన్నూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు చలికొండ రవిబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కూరపాటి సతీష్, చేబ్రోలు మండల పార్టీ అధ్యక్షు లు మండలనేని కోటయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు కాలేషా, ఫణి, రేవంత్ పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ జీవన ప్రమాణాలు పెంచాలి : విజయ వర్ధన్



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : పాఠశాల దశ నుంచే ప్రతి విద్యార్థి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై అవగాహన కలిగి ఉండాలని 'డీడ్స్' వ్యవస్థాపకులు డాక్టర్ విజయవర్ధన్ మంచాల అన్నారు. గురు వారం పొన్నూరు పట్టణంలోని సెయింట్ థామస్ కేరళ హై స్కూల్లో జరిగిన కార్యక్రమంలో మాట్లా డారు. పేదరికాన్ని నిర్మూలించటం, ఆరోగ్య సంరక్ష ణ జీవన ప్రమాణాలు పెంపు ,నాణ్యమైన విద్య, లింగ సమానత్వం, అందరికీ త్రాగునీటి వసతిని కల్పించడం, పారిశుద్ధ్య ని పెంపొందించటం, పరిశ్రమలు, ఆవిష్కరణలు, మౌలిక సదుపాయాలు తదితర 17 అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వివిధ అంశాలపై విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వాటి ప్రాధాన్య తలను వివరించారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి దేశ పురోగాభివృద్ధికి తోడ్పడాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో రూబెన్ కృష్టాఫర్ మురారి మాట్లా డుతూ ఐక్యరాజ్య సమితి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సుస్థిరా భివృద్ధి లక్ష్యాలు కార్యక్రమంపై అవగా హన చేపడుతున్నట్లు పేర్కొన్నారు. డీడ్స్ సంస్థ చేపడుతున్న కార్యక్రమాలు, లక్ష్యాలను కార్యక్రమంలో ప్రదర్శించా రు. సెయిం ట్ థామస్ హై స్కూల్ ప్రిన్సిపల్ రోజ్ థామస్, ఉపాధ్యాయు లు, సిబ్బంది పాల్గొన్నారు.

# నులకపేటలో ఘనంగా అమ్మవారి ఊరేగింపు, తెప్పోత్సవం



తాడేపల్లి మేజర్ న్యూస్ : విజయ దశమిని పురస్కరించుకొని నులకపేట 4 వలైన్ సుందర య్య ప్రెస్ వర్క్స్ కాలనీలో అమ్మవారి భక్త బృందం ఆధ్వర్యంలోమొదటి సంవత్సరం ఏర్పా టు చేసిన శ్రీ కనకదుర్గ అమ్మవారి విగ్ర హం వద్ద శ్రీ దేవి శరన్నవరాత్రి మహో త్సవాలు వైభవంగా జరిగాయి. గత తొమ్మిది రోజుల నుంచి విశేష అలంకర ణలతో, కుంకుమ పూజలు అందుకొని గురువారం సాయంత్రం అమ్మవారి ఊరేగింపు జరిగింది.ముందుగా అన్న దానం జరిగింది.అనంతరం అమ్మవారి ఊరేగింపు మేళ తాళాలు, కనక తప్పెట్లు, బాణా సంచా కాల్పులు, యువకుల కేరింతల మధ్య అత్యంత వైభవంగా సాగింది. మహిళా భక్తులు ఊరేగింపులో అమ్మవారి రథం ఎదుట నీరు వారపోసి టెంకాయలు కొట్టి, కర్పూర నీరాజనాలు సమర్పించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నులకపేట అమ్మవారి భక్త బృందం రత్నకరం అంజిరాజు, రత్నాకరం కోటం రాజు, రత్నకరం శ్రీనివాస్ రాజు, శోభన్ రాజు సత్యనా రాయణ రాజు, రామకృష్ణ, రమేష్, పెర్ల సుబ్బారా వు, విజయ లక్ష్మి, వింజనం గణేష్, కూరపాటి శ్రీనివాసరావు, శోభారాణి, రామరాజుసుమలత, వెంకమరాజు, భాగ్యలక్ష్మి, వెంకటనారాయణ, జ్యోతి, వెంకటేశ్వరరాజు, రాగమ్మ బ్రహ్మ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్ రెండోసారి విజయం సాధించాలని దర్గాలో నాజర్ ప్రత్యేక ప్రార్ధనలు

పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా వైయస్ జగన్ మోహన్ రెడ్డి గెలవాలని, పేద ప్రజలకు మరెన్నో సంక్షేమ పథకాలు అమలు చేయాలని దుష్ట చతుష్టయాన్ని తరిమికొట్టాలని పెద్దకాకాని బాజీ బాబా దర్గాని సందర్శించి బుధవారం సాయంత్రం పొన్నూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ నాజరు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెదకాకాని మండల మాజీ అధ్యక్షుడు గుంటుముక్కల పూర్ణచం ద్రరావు ,సుంకర నర్సి రెడ్డి, పొన్నూరు పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు మొల్లా కరీం, పొన్నూరు నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ మంచాల కృష్ణ, దర్గా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# న్యాయదేవత సాక్షి గా అమరావతి రైతుల వినూత్న నిరసన



తాడికొండ మేజర్ న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ గ్రామంలోని అమరావతి రాజధాని దీక్ష శిబిరం వద్ద న్యాయదేవత సాక్షిగా వినూత్నంగా రైతులు మోకాళ్లపై నుంచొని మహిళలు కళ్లకు గంతలు కట్టుకొని న్యాయం కావాలని నిరసన కార్యక్రమం చేయడం జరిగినది ఈ సందర్భంగా రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీ బండ్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ చంద్రబాబు గారిని అక్రమంగా అరెస్ట్ చేసి ఇబ్బందులకు గురి చేయటం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ లాంటిదని పేర్కొన్నారు చివరకు న్యాయమే గెలుస్తుందని న్యాయదేవత సాక్షిగా నిరసన చేపట్టారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రైతులు మహిళలు పాల్గొన్నారు

# సాగునీరు అందక ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించిన తెలుగుదేశం పార్టీ నాయకులు



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండల గ్రామంలోని ఖరీఫ్ సీజన్కు నీరు అందక ఎండిపో యిన పంట పొలాలను రైతు లుఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులను దుగ్గిరాల మండల తెలుగు దేశం పార్టీ నాయకులు. పరిశీలన చేశారు. పంట పొలాలకు నీరు లేక ఎండిపోయిన పంటలకు తక్షణమే నష్టపరిహారం అందించి పంట రుణాలను రద్దు చేయాలని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వైసిపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .పొలాలకు నీరు అందించడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపణలు చేశారు .మండలంలోని దుగ్గిరాల పెనుమూలి కంఠంరాజు కొండూరు చిలువూరు గ్రామా ల్లోని ఎండిన పంట పొలాలను పరిశీలించి ఈ మేరకు డిమాం డ్ చేశారు. తదనంతరం రైతులు ఎదుర్కొంటున్న సమ స్యలను సవివరంగా తెలుసుకు న్నారు. ఈ సంద ర్భంగా. సాగునీరు అందక ఎండిపోయి న పంట పొలాలను పరిశీలిం చిన తెలు గుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ఆంధ్రదేశానికి పట్టెడు అన్నం అందించే రైత న్నలు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నప్పటికీ వైసీపీ ప్రభు త్వానికి చీమకుట్టినట్లుగా లేదని, పంట పొలాలు బీడులు గా మారుతున్న ప్రభుత్వానికి చలనం లేదని విమర్శించారు. హై లెవెల్ ఛానల్ క్రింద సాగులో ఉన్న 27 వేల ఎకరాలలో పంట లను ప్రత్యక్షంగా పరిశీలన చేయగా, రైతులప్రా ణం తరుక్కుపోతుందని వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టినప్పటికీ నీరు లేక ఎండిపోతున్న పంటల పరిస్థితులు రైతులకు అనుకూలంగా లేవని రైతులు తమ ఆందోళన. నువ్యక్తం చేస్తు న్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. నీటి కోసం రైతు పక్షాన తెలుగుదేశం పార్టీ పోరాడుతున్నప్పటికీ వైసీపీ ప్రభుత్వంలో మార్పులు లేక రైతులు కన్నీళ్లు కారుస్తున్నారన్నారు. తక్షణమే వైసీపీ ప్రభుత్వం స్పందించి రైతులు పై ప్రేమ చూపించి ఎండిపోతున్న వరి పంటలను కాపాడే దుకు నీటిని విడుదల చేయాలని వైసిపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకి దేవి గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, నియోజకవర్గం రైతు అధ్యక్షులు మరీదు శివయ్య ,రైతు ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి శ్రీనివాసరావు, నందిపాటి జోగారావు, మండల పార్టీ అధ్యక్షురాలు కేశంనేని శ్రీ అనిత కొల్లూరు శివనాగ మల్లేశ్వరరావు, గూడూరు వెంకటరావు, నాయుడు సీతయ్య, పుతుంబాక సాయి కృష్ణ, టి.అశోక్, తోటకూర సీతారామయ్య, పోసాని వెం కట అప్పారావు, యద్ల సుదర్శన్ రావు, రైతులు. తదితరులు పాల్గొన్నారు.

# వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యమిస్తున్న సీఎం : శ్రీనివాసరావు

పెదకాకాని మేజర్ న్యూస్ : విద్య వైద్య రంగాలలో ఆంధ్రప్రదేశ్ ని దేశానికి ఆదర్శంగా ముఖ్యమంత్రి అభివృద్ధి చేస్తున్నారని పెదకాకాని మండల పరిషత్ అధ్యక్షులు తుళ్ళిమిల్లి శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని అనమర్లపూడి గ్రామంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాం పులో ముఖ్యఅతిథిగా ఎంపీపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ నాడు నేడు ద్వారా ఎవరు ఊహించని విధంగా రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలను ముఖ్యమంత్రి తీర్చిదిద్దార న్నారు. అభివృద్ధి అంటే ప్రభుత్వ పథకాలు అర్హు లైన ప్రతి ఒక్కరికి చేరువ చేయటమని ఆచరణలో రాష్ట్రంలో వార్డు, గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా చూపిందన్నారు. ప్రధానంగా వైద్య రంగంలో ఖాళీ




పోస్టుల భర్తీ, మెడికల్ కాలేజీలు, అర్బన్, ప్రైమరీ హెల్త్ సెంటర్ల నూతన స్థాపన, ఆరోగ్య శ్రీ పరిధిలోకి వ్యాధుల సంఖ్య పెంపుద్వార వైద్య రంగంలో పెను మార్పులకు శ్రీకారం చుట్టారన్నా రు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఇంటివద్దకే సూపర్ స్పెషాలిటి వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చిన ఘనత దేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే సాధ్యమైనదన్నారు. మండ లంలో సచివాలయాల వారీగా వాలంటీ ర్లు, ఏ.యన్.యం లు ప్రతి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరీక్షలు చేయడంతో పాటు వారి పరిధిలో క్యాంపు ఎప్పుడు,ఎక్కడ జరుగు తుందని తెలియచేస్తున్నారు. ప్రజలు కూడా హెల్త్ క్యాంపు లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జడ్పిటిసి గోళ్ళ జ్యోతి తాసిల్దార్ రత్నం ఎంపీడీవో రామకృష్ణ వై.సి.పి నాయకులు పాల్గొన్నారు.

# నిజం గెలవాలి భువనేశ్వరి కి అండగా నిలవాలి : పులి చిన్న



తుళ్లూరు మేజర్ న్యూస్ : చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి కి ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్త అండగా నిలవాలని అమరావతి దళిత జేఏసీ నాయకుడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పులి చిన్న పేర్కొన్నారు చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక మనోవేదనతో మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శిస్తూ నారా భువనేశ్వరిచేపట్టిన "నిజం గెలవాలి" బస్సుయాత్రకు శ్రీకారం చుట్టిన విషయాన్ని గుర్తు చేశారు నారావారిపల్లెలో తండ్రి ఎన్టీఆర్ ఆశీస్సులు అందుకుని చంద్రగిరికి బయలుదేరిన భువనేశ్వరి చరిత్రలో నిలిచిపోతుంది అన్నారు నిర్బంధాలు ప్రజల్పించి దూరం చేయలేవని, నిజం గెలిచి తీరుతుందని, మరింత బలంగా చంద్రబాబు నాయుడు ప్రజల కోసం-రాష్ట్ర ప్రగతి కోసం పనిచేస్తారని ఆయన తెలిపారు

# సామాజిక బస్సు యాత్రలో మీ వారు చంపిన వాళ్ళ గురించి కూడా చెప్తారా..!?

**జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు"గన్నమనేని" ప్రశ్న**

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: వైసీపీ పార్టీ చేపడుతున్న సామాజిక సాధికార బస్సు యాత్రలో నాలుగున్నరేళ్ళ ప్రభుత్వ పాలనలో చంపబడిన, నేలకొరిగిన దళిత బాధితుల గురించి కూడా చెప్పాలని టీడీపీ నర్సరావుపేట పార్లమెంట్ ఉపా ధ్యక్షులు గన్నమనేని శ్రీనివాసరావు వైసీపీ నాయ కులకు సూచించారు. గురువారం ఎన్టీఆర్ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... గతంలో సామాజిక యుద్ధభేరి పేరిట చేపట్టిన బస్సు యాత్ర తుస్సు మందని.... మళ్లీ కొత్త రూపంలో సాధికార యాత్ర చేపడుతున్నట్లు చెప్పారు. యాత్రకు నిర్మాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అయితే, యాత్ర సారధులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, లేళ్ళ అప్పిరెడ్డి, తలసిల రఘురాం అని, కథ, స్క్రీన్ ప్లే, మాటలు, పాటలు, దర్శకత్వం, సకల శాఖా మంత్రి, ప్రధాన సలహాదారుడు సజ్జల అన్నారు. యాత్రలో డ్యాన్సులు, ఫైట్లు అంబటి రాంబాబు,




జోగి రమేష్, కొడాలి నాని, బొత్స సత్యనారాయణ లాంటి వారు ఉండవచ్చని, మంత్రి రోజా ప్రత్యేక పాత్రలో ఐటెం సాంగ్స్ లో ఉంటుందేమో అన్నారు. బస్సుకు వెనుక, ముందు డాక్టర్ సుధాకర్, డాక్టర్ అచ్చెన్న, డ్రైవర్ సుబ్రహ్మణ్యం, గుంటూరు రామ, భూక్యా రామ, అబ్దుల్ సలాం, సంధ్యాల నాగమ్మ, పులివెందుల మహాలక్ష్మి, ఒంగోలు(అంగన్వాడీ) నూకానమ్మ, అమర్నాథ్ ఫోటోలను కూడా అంటి ంచాలని యాత్ర నిర్వాహణకు సూచించారు. 27 రకాల దళితుల సంక్షేమ పథకాలను ఎత్తివేసి, దాదాపు 33 వేల కోట్లు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళించి, కార్పొరేషన్లకు నిధులు లేకుండా చేసి, ల్యాండ్ పర్చేజ్ స్కీమ్ ను మర్చిపో యారు. అంబేద్కర్ విదేశీ విద్య పేరును దొంగి లించి, మీ పేరు పెట్టుకొని, మాజీ మంత్రి విశ్వరూ ప్ ఇల్లు తగలబెట్టి, ఎస్సీలపై ఎస్సీ అట్రాసిటీ కేసులు పెట్టిన విషయాన్ని దళితులు మర్చిపో లేరు... మన ముఖ్యమంత్రి ఇప్పుడు నా ఎస్సీ లు, నా బీసీ లు, నా మైనారిటీలు అని వాల్యూమ్ పెంచి కేకలేస్తున్నారు....మీరు ఎన్ని కేకలు వేసినా, రంకెలేసినా, మీ మాటలు విశ్వసించే పరిస్థితి దాటిపోయింది... చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకుంటే ఉపయోగం లేదు. సామాజిక న్యాయం అనే మాట, మాట్లాడే అర్హత వైసీపీకి లేదని గన్నమనేని తేల్చి చెప్పారు.

# సాగు యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కార్యక్రమం



పెదకాకాని మేజర్ న్యూస్ : మండల పరిధిలో రైతులు సాగు చేస్తున్న పంటల యాజమాన్య పద్ధతులపై గురువారం గొల్లమూడి గ్రామంలో మండల వ్యవసాయ అధికారిని సంధ్యారాణి ఆధ్వర్యంలో యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా పంటలలో సంక్రమిస్తున్న చీడ పురుగు తెగుళ్ళ గురించి వాటి నివారణకు ఉపయోగించాల్సిన మందుల గురించి ఆమె రైతులకు శాస్త్రీయంగా వివరించారు అనంతరం గొల్లమూడి పంచాయతీ కార్యాలయం నందు 2023 ఖరీఫ్ సీజన్లో నమోదు చేసిన పంటల లిస్టును ప్రదర్శించారు.

# పోలీసుల ఆయుధాల ప్రదర్శన



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: పోలీస్ అమర వీరుల వారోత్సవాలను పురస్కరించుకొని పోలీసు పెరేడ్ గ్రౌండ్స్ మైదానంలో పోలీసు ఆయుధాల ప్రదర్శన (ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్) గురువారం జరిగింది. ఎఆర్ అదనపు ఎస్పీ కోటేశ్వరరావు, ఎఆర్డిఎస్పి చంద్ర శేఖర్ రావు కార్యక్రమాన్ని ప్రారంభించా రు. విధి నిర్వహణలో వాడే ఏకే 47, పిస్టల్, వజ్రా వాహనం, బాంబ్ డిస్పోజ ల్స్ ప్రదర్శించారు. పాఠశాల విద్యార్థులు ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు.

# ఓటర్ల జాబితాను నిశితంగా పరిశీలించాలి : కోవెలమూడి రవీంద్ర




గుంటూరు, మేజర్ న్యూస్ : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు గురువారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ సర్వ సభ్య సమావేశం ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ప్రధానంగా ఓటర్ వెరిఫికేషన్, బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం 45 రోజుల కార్యక్రమం చంద్రబాబు అక్రమ అరెస్ట్ గురించి ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించబోతున్నాము. ఈ సందర్భముగా మరో రెండు రోజుల్లో ఓటర్ జాబితా విడుదల కాబోతుంది. దీనిని పరిసలించి, అక్రమ ఓట్లు నమోదు అయితే వెంటనే ఎన్నికల కమిషన్ కు నివేదిస్తాము. గతంలో ఒకే డోర్ నెంబర్ పై అనేక దొంగ ఓట్లు నమోదు అయ్యాయని గుర్తించాము. పర్చూరులో ఏమి జరిగిందో కిందిస్థాయి అధికారులు గుర్తుంచుకొని న్యాయం గా నడుచుకుంటే మంచిదని తెలియజేస్తున్నాము. తెలుగుదేశం పార్టీ సాను భూతి పరుల ఓట్లు తొలగించారు. ప్రజల్లో గెలవటం చేతకాక ఓట్లు తొలగిం చి, అడ్డదారుల్లో గెలుద్దాము అని చూస్తున్న మీకు తగిన రీతిలో బుద్ధి చెపుతా ము. ఈ కార్యక్రమంలో పరిశీలకులు కనకాచారి, కొమ్మినేని కోటేశ్వరరావు, ఈరంటి వర ప్రసాద్, మానుకొండ శివప్రసాద్, చింతకాయల రామారావు, శుకవాసి శ్రీనివాస్ రావు, కనపర్తి శ్రీనివాస్రావు, తాళ్ల వెంకటేష్ యాదవ్, మన్నవ సుబ్బారావు,కసుకుర్తి హనుమంతరావు, లాల్ వజీర్, ఆడక శ్రీనివాస్ , పేరయ్య,మహమ్మద్ రఫీ,రావిపాటి సాయి,పోపూరి నరేంద్ర పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి సహకరించాలి




గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: మండల అభివృద్ధికి నేతలు అధికారులు సహకరించాలని రూరల్ మండలం జడ్పిటిసి సభ్యులు తుమ్మల సుబ్బారావు కోరారు. గుంటూరు రూరల్ మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మండల సర్వ సభ్య సమావేశం గురువారం జరిగింది సమావేశానికి గుంటూరు రూరల్ మండల జడ్పిటిసి సభ్యులు తుమ్మల సుబ్బారావు, ఎంపీపీ పులగం దివ్య, మరియు మండల అభివృద్ధి అధికారి ఆదినారాయణ పాల్గొన్నారు. మండల సమగ్ర అభివృద్ధి కోసం మండలంలోని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు సూచించిన పలు అభివృద్ధి పనులను సమావేశంలో చర్చించి తీర్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశ్వరరావు, ఏవో సుబ్రహ్మణ్యం, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ కార్యదర్శులు, సర్పంచులు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బీరు సీసాతో దాడి... యువకుడు మృతి

గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: మద్యం మత్తులో బీరు సీసాతో దాడి చేయగా ఓంకారం చారి(21) అనే యువకుడు మృతి చెందాడు. పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం అర్ధరాత్రి శ్యామల నగర్ గేట్ సమీపంలో ఈ సంఘటన జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... సమీపంలోని బార్ అండ్ రెస్టారెంట్లో ఓంకారం చారితో పాటు మరొక యువకుడు మద్యం తాగుతున్నారు. బార్ మూసి వేసే సమయం కావడంతో సిబ్బంది వారి ఇరువురిని అక్కడి నుంచి పంపించి వేశారు. బయటికి వచ్చిన ఇరువురు మద్యం మత్తులో దుర్భాషలాడుకున్నారు. వాదోపవాదాల నేపథ్యంలో గుర్తు తెలియని ఆ యువకుడు ఓంకారం చారి పై బీరు సీసాతో దాడి చేశాడు. తీవ్ర గాయాలు కావడంతో అతను అక్కడే మృతి చెందాడు. విషయం తెలిసిన వెంటనే పట్టాభిపురం పోలీసులు సంఘటన స్థలానికి వెళ్ళి విచారణ చేపట్టారు. మృతుడు సమీపంలోని వెంకటరమణ కాలనీకి చెందిన యువకునిగా గుర్తించారు. దాడి చేసిన యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. గుంటూరు వెస్ట్ డిఎస్పి ఉమామహేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ప్రదర్శనలో ఇ-క్రాఫ్ నమోదు జాబితా



యడ్లపాడు, మేజర్ న్యూస్ : మండలం పరిధిలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ఇ-క్రాప్ నమోదు ముసాయిదా జాబితాను ప్రదర్శనకు ఉంచినట్లు యడ్లపాడు మండల వ్యవసాయ అధికారి సిహెచ్ సరిత తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ 2023-24 ఖరీఫ్ సీజన్లో మండలం పరిధిలో వివిధ రకాల పంటలు సాగు చేసిన వివరాలను క్షేత్రస్థాయిలో వెళ్లి 10,0021 ఎకరాల గుర్తించి ఈ క్రాప్ నమోదు చేసినట్లు వెల్లడించారు. సామాజిక తనిఖీల్లో భాగంగా ఈ-క్రాప్లో నమోదైన ఆయా వివరాలను ఆర్బీకేల వద్ద అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. 26 నుంచి 29వ తేదీ వరకు ఆయా బోర్డులపై ప్రదర్శనకు ఉంచుతామన్నారు. అనంతరం సదరు ముసాయిదా జాబితాలను గ్రామసభలను నిర్వహించి బహిరంగంగా చదివి వినిపించడం జరుగుతుందన్నారు. అయితే ముసాయిదాల్లో ఉన్న వివరాల్లో తప్పులు, అభ్యంతరాలు ఉన్నట్లయితే సమీపంలోని ఆర్బీకేలను సందర్శించి వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు వ్రాతపూర్వకంగా తెలియజేయాలన్నారు. సవరణలకు ఇదే చివరి అవకాశం అని, తుది జాబితా ప్రకటన వెలువడ్డాకా ఎలాంటి మార్పులు, చేర్పులు ఉండవన్నారు. ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# తాను చేస్తున్న శాఖపై అవగాహన లేని మంత్రి "రాంబాబు"



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి మట్టి రాంబాబుకి తాను చేస్తున్న శాఖపై అవగాహన లేదు... కేవలం మట్టి తవ్వకోటం.. ,భూములు ఆక్రమించుకునేందుకే అంబటి కి మంత్రి పదవి ఉందని... మంత్రి అంబటి పై చెప్పులు విసిరే రోజు దగ్గరలో ఉందని జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు ఎద్దేవా చేశారు. రైతులను అదుకునే ఆలోచన ప్రభుత్వానికి లేదు ..ఈ రాష్ట్రం ఎడారి గా మారింది.రైతులు పరిస్థితి దారుణంగా వుంది. మురుగు నీటిపై ఆధారపడి రైతులు పంట సాగు చేసుకునే పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వెలిబుచ్చారు. గురువారం ఆయన సత్తెనపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంత్రి అంబటి మానసిక స్థితి సరిగాలేదు...సాగర్ కుడికాలువకు వేంటనే నీరు విడుదల చేయాలి .. అన్న ఆలోచన మంత్రికి లేకపోవడం దారుణమన్నారు. పొలాలు ఎండి పోతే మట్టి తవ్వుకునే అలోచన లో మంత్రి అంబటి రాంబాబు ఉన్నారని తెలియజేశారు. నాగార్జున సాగర్ నుంచి గుక్కెడు నీరు తెచ్చే పరిస్థితి ప్రభుత్వానికి లేదు ..పంటలకు సాగునీరు ను విడుదల చేయకపోతే దర్నా చేస్తాం అని జనసేన జిల్లా అధ్యక్షుడు తెలియజేశారు..సత్తెనపల్లి నియోజకవర్గంలో చేస్తున్న సంకల్ప యాత్ర పై ఒక జిల్లా అధ్యక్షుడిగా నాకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదని కేవలం కొంతమంది వ్యక్తులు వాళ్ళ స్వలాభం కోసం చేస్తున్న కార్యక్రమంగానే మేము చూస్తున్నామని తెలియజేశారు...పార్టీ వ్యతిరేక కార్యక్రమంలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరిపై ఖచ్చితంగా పార్టీ అధిష్టానం త్వరలోనే చర్యలు తీసుకుంటారని తెలియజేశారు. సత్తెనపల్లి జనసేనలో రెండు వర్గాలు లేవు... అందరూ ఒకటి గానే ఉన్నారని తెలియజేశారు. ఈ పత్రికా సమావేశంలో జిల్లా సంయుక్త కార్యదర్శి సిరిగిరి శ్రీనివాసరావు, తిరుమల శెట్టి మల్లేశ్వరి, రాజుపాలెం మండలం ఉపాధ్యక్షులు పసుపులేటి వెంకటస్వామి, అంచుల అనీష్, నకరికల్లు ఉపాధ్యక్షులు బత్తిన శ్రీనివాసరావు, బాధినీడు సుబ్బారావు, నాగార్ వలి, దమ్మాలపాడు ఎంపీటీసీ సిరిగిరి రామారావు, పట్టణ నాయకులు రాడ్డు శ్రీనివాసరావు,సిరిగిరి మణికంఠ, బత్తుల ఆంజనేయులు, అల్లం శెట్టి వెంకటేశ్వర్లు, కేదారి రమేష్ పాల్గొన్నారు.

**జిల్లా అధ్యక్షుని వ్యాఖ్యలను ఖండించిన నాయకులు...!!**

సత్తెనపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశం లో ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షుడు గాదె వెంకటేశ్వర్లు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు తెలిపారు. నిస్వార్థంగా ఎటువంటి పదవులు ఆశించ చకుండా క్రమశిక్షణతో జనసేన పార్టీలో కొనసాగుతూ,పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు పలు కార్యక్రమాలు చేపట్టిన బొర్రా వెంకట అప్పారావు వైసీపీకి అనుకూలంగా ఉన్నారనటం హాస్యాస్పదం. అలాగే నాలుగు మండలాల కన్వీనర్లను రెండు మూడు రోజుల్లో తొలగిస్తానని అంటూ చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. జనసేన పార్టీని ప్రజల్లోకి తీసుకొని వెళ్ళటం లక్ష్యంగా పనిచేస్తున్న బొర్రా వెంకట అప్పారావును, ఆయన ఎవరో తెలియదని ఏ హోదాతో పని చేస్తున్నారో తెలియదు అంటూ మాట్లాడం బాధాకరం. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యుడు,బత్తుల కేశవ సత్తెనపల్లి రూరల్ మండల అధ్యక్షుడు నాదెండ్ల నాగేశ్వరరావు, రాజుపాలెం మండల అధ్యక్షుడు తోట నరసయ్య, ముప్పాళ్ళ మండల అధ్యక్షుడు సిరిగిరి పవన్ కుమార్, నకరికల్లు మండల అధ్యక్షురాలు తాడువాయి లక్ష్మి, పట్టణ ఏడవ వార్డు కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్ కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు బియ్యం మరియు దుస్తులు పంపిణి



వెల్దుర్తి మేజర్ న్యూస్ : పలనాడు జిల్లా వెల్దుర్తి మదలం మరియు వెల్దుర్తి గ్రామ ఎస్సీ కాలనీ లో బియ్యం,దుస్తులు పంపిణీ చేశారు మెట్టు గోవింద రెడ్డి విఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ గురజాల డివిజన్ సభ్యులు మరియు వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ మెట్టు గోవిందరెడ్డి మరియు వెల్దుర్తి పోలీస్ స్టేషన్ SI శ్రీహరి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు ఈలాంటి సమాజ సేవ పేద వారికి బియ్యం దుస్తులు పంపిణీ చేయడం చాలా సంతోషకరం కరోనా టైమ్ లో మా డిపార్ట్ మెంట్ వారికి కూడా భోజనం మరియు మంచినీరు అందించడం లాంటివి గోవింద రెడ్డీ చేశారు ఇలాంటి కార్యక్రమాలు ద్వారా పేదవారికి సహాయపడటం గర్వించ దగిన విషయం అని అన్నారు. మెట్టుగోవింద రెడ్డి మాట్లాడుతూ మా ఆశ్రయం లో ఎవరైనా బాగా ఇబ్బందులకు గురి అయితే మేమే ఆహారం, దుస్తులు అన్ని సదుపాయలు మా ఆశ్రయం లో కలిపిస్తాం ఎవరు తోడు లేకోపోతే మా ఆశ్రయం లో చేరవచ్చు అని ఆయన చెప్పారు ఈ కార్యక్రమానికి ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానటరింగ్ సభ్యులు రాయనూతల సురేష్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రాయనూతల ఎల్నొరమ్మ, అదిరాల ఆదాం ,మాజీ ఎంపీటీసీ ,దాసరి సుందరావు, హెరాంగార్డ్స్ A.మాణిక్యం, పిచ్చయ్య మరియు ఎస్సీ కాలనీ యువకులు, వృద్ధులు, పిల్లలు పాల్గొన్నారు

# వామపక్ష ఉద్యమనేత, జంపని శ్రీహరి మృతి





చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : వామపక్ష ఉద్యమనేత, విశ్రాంత రసాయన శాస్త్ర అధ్యాపకులు జంపని శ్రీ హరి బాబు(72) గురువారం మృతి చెందారు. వీరు కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. సుదూర ప్రాంతాల నుంచి బంధువులు రావాల్సి ఉన్నందున శుక్రవారం మధ్యాహ్నా న్నాము అంత్యక్రియలు నిర్వహించ నున్న ట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. భౌతిక కాయాన్ని పందరిపురం 8వ లైను లోని స్వగృహంలో ఉంచారు. వీరు కెమిస్ట్రీ అధ్యపకులుగా పనిచేస్తూ వామపక్ష ఉద్యమాల్లో విరివిగా పాల్గొన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు బొల్లు శంక ర్రావు గురువారం పార్థివదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. శంకర్రావు మాట్లాడుతూ ఈయన పెదనందిపాడులో తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రానికి, పాలపర్రులో అభివృద్ధి కార్యకలపాలన్నిటికి తన వంతుగా సహాయ,సహకారాలు ఇచ్చారన్నారు. జన విజ్ఞాన వేదికలో ప్రారంభం నుంచి పని చేశారన్నారు. ఇంకా ఆయన పని చేసిన కళాశాలల్లో తన శక్తి మేర మంచినీళ్ల, అదనపు తరగతి గదుల నిర్మాణానికి సహాయ సహకారాలు అందించారన్నారు. సిపిఎం కి పూర్తి మద్దతు దా రుగా జీవిత కాలం ఉన్నారని బొల్లు శంకర్రా వు అన్నారు. శ్రీ హరి బాబు మృతదేహాన్ని సందర్శించిన వారిలో సిపిఎం పట్టణ కార్య దర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు, తియ్యగుర ప్రతాప్ రెడ్డి, పెదనందిపాడు మండల కా ర్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు,నూతలపాటి కాళిదాసు, కె.శ్రీనివాస రెడ్డి, ఏ.వి. శివయ్య, జనవిజ్ఞానవేదిక రాష్ట్ర కార్యదర్శి దార్ల బుజ్జిబాబు,వివికె సురేష్, ముత్తవరపు రవీంద్ర బాబు,పోపూరి సుబ్బా రావు, మానుకొండు ఉపేంద్ర జంపని రామా రావు తదితరులు పాల్గొని ఘన నివాళ్ళు అర్పించి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. పల్నాడు జిల్లా సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు వై రాధా కృష్ణ, శ్రీహరిబాబు మృతికి జోహార్లు తెలుపుతూ వారికి సంతాపాన్ని కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

# గ్రానైట్ క్వారీ అవకతవకలపై విచారణ



చిలకలూరిపేట రూరల్, మేజర్ న్యూస్ : మండలంలోని బొప్పూడి గ్రామంలో సర్వే నెంబరు 324/పి లో గల సిహెచ్ చెంచుకుమారి గ్రానైట్ క్వారీ లో జరిగిన అవకతవకల వ్యవహారంలో గురువారం మైనింగ్ శాఖ ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. నార్నే హనుమంతరావు అనే వ్యక్తి మైనింగ్ సేఫ్టీ ఉన్నత అధికారులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ విచారణ జరిగింది. ఈ కార్యక్రమంలో మైనింగ్ అధికారి డిఎంఎస్ రఘుపతి పెద్దిరెడ్డి, అసిస్టెంట్ జియాలజిస్ట్ ఆనంద్, పల్నాడు జిల్లా మైనింగ్ సేఫ్టీ అధికారి అప్పలనాయుడు, నెల్లూరు సంబంధిత అధికారులు పాల్గొని విచారించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అప్పాపురం రమేష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# చర్లగుడిపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష



గురజాల, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు గురువారం చర్లగుడిపాడు గ్రామ సచివాలయం-1 పరిధిలో మెడికల్ ఆఫీసర్ రూస్నీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆరోగ్య సురక్ష క్యాంపు నందు ఇద్దరు స్పెషలిస్ట్ డాక్టర్లు ఎన్.వెంకయ్య జనరల్, పులుకూరి లక్ష్మి గైనకాలజిస్ట్ మరియు ఇద్దరు ఎంబిబిఎస్ డాక్టర్లు ఒక కంటి డాక్టర్, హెల్త్ సూపర్వైజర్లు %మీఎన్నూ% లు ఏఎన్ఎంలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 400 మంది వైద్య సేవలు వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, తాసిల్దారు, ఈవోపీఆర్డి, సెక్రటరీ శివ కోటేశ్వరావు, గ్రామ సర్పంచ్ వైస్ ఎంపీపీ శేషమ్మ వేముల చలమయ్య,బత్తుల ప్రసాద్, మాజీ సర్పంచ్ పోట్ల నారాయణ, యువనాయకులు కావూరు అంజి బాబు, పోటు వేణు, మణిదీప్, తండా మస్తాన్, కాస అనిల్, సచివాలయ సిబ్బంది మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

# గుట్కా నానిని పిచ్చాస్పత్రికి తరలించాలి: మాజీ మంత్రి ప్రత్తిపాటి



నాదెండ్ల, మేజర్ న్యూస్ : మతిభ్రమించి పిచ్చికుక్కలా ఊరి మీద మొరుగుతున్న కొడాలి నాని అలియాస్ గుట్కా నానిని తక్షణం పిచ్చాస్పత్రికి తరలించాలని మాజీ మంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు డిమాండ్ చేశారు. ఎందరో మహానుభావులు పుట్టిన, నడిచిన గుడివాడ గడ్డపై చెడబుట్టిన దరిద్రుడు నాని అని ప్రత్తిపాటి మండిపడ్డారు. చంద్రబాబు కుటుంబం, భువనేశ్వరమ్మ జోలికి రావొద్దని ఇంతకు ముందే హెచ్చరిక పంపించామని, ఇప్పుడు చివరిసారిగా మరోసారి చెబుతున్నామన్నారు. చంద్రబాబు కుటుంబసభ్యులపై పిచ్చి ప్రేలాపనలు పేలితే సహించేది లేదని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. త్వరలోనే కొడాలి నాని నాలుకకు వాతలు పెడతామన్నారు. చిలకలూరిపేట క్యాంపు కార్యాలయంలో గురువారం ప్రత్తిపాటి పుల్లారావు మీడియాతో మాట్లాడారు. నిండు శాసనసభలో ఇదే వైకాపా కౌరవసేన భువనేశ్వరమ్మపై చేసిన దారుణ వ్యాఖ్యల్ని రాష్ట్ర ప్రజలు ఎవరూ మరిచి పోలేదన్నారు. సమయం వచ్చినప్పుడు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. కొడాలి నాని లాంటి పిచ్చి కుక్కలకు, గుట్కా మట్కా క్యాసినో బ్యాచ్‌లకు చంద్రబాబు గొప్పతనం ఏం తెలుసు ఎద్దేవా చేశారు. జగన్ మెచ్చుకోలు కోసం, పదవుల కోసం, కాంట్రాక్టుల్లో కమీషన్ల కోసం కక్కుర్తిపడి ఊరి మీద పడి నోటికి ఎంతొస్తే అంత మాట్లాడుతున్నాడని దుయ్యబట్టారు. మచ్చలేని చంద్రబాబుపై అక్రమకేసుల పెట్టి జైల్లో పెట్టడాన్ని ప్రశ్నిస్తూ ప్రజల కోసం, రాష్ట్ర భవిష్యత్ కోసం భువనేశ్వరమ్మ నిజం గెలవాలని యాత్ర చేపడితే ఆమెపై నోరు పారేసుకుంటావా? నిజం ఏంటో ప్రజలు అందరికీ తెలుసు. ఇవాళో, రేపో కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటకు వస్తారని అన్నారు. చంద్రబాబు కేసుల కోసం 45 రోజుల్లో న్యాయవాదులకు 30 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారా.. నువ్వు దగ్గర ఉండి లెక్క పెట్టావా, లేదా ఈ మధ్య తెలుగుదేశం ఆఫీసులో గుమాస్తా ఉద్యోగం చేస్తున్నావా? అని కొడాలిని ఉద్దేశించి ప్రశ్నించారు. సైకో జగన్ తన సొంత చిన్నాన్నను చంపిన కేసులో అవినాష్ రెడ్డి బెయిల్ కోసం ఎంత ఖర్చుపెట్టాడో... రాజధాని అమరావతి ఉసురు తీయడానికి కోర్టు కేసులపై ఎంత ఖర్చు పెట్టాడో వెల్లడిస్తావా? తలపై పదుల కేసులు పెట్టుకుని కనీసం ఇంతకాలం కోర్టు వాయిదాలకు హాజరు కాకుండా ఉండడానికి లాయర్లపై ఎంత ఖర్చు చేశాడో.. చంద్రబాబుపై పెట్టిన అక్రమకేసుల వాదనల ఖర్చు పేరుతో జగన్ ఎంత ప్రజాధనం దోచి పెట్టారో చెప్పగలవా? గుట్కా నాని ఇకనైనా ముందు నీ స్థాయి తెలుసుకో. నువ్వొక ఎమ్మెల్యే, మాజీ మంత్రివి అని గుర్తు పెట్టుకో. ఆడవారి విషయంలో ముఖ్యంగా చంద్రబాబు కుటుంబ సభ్యుల విషయంలో మాట్లాడేటప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకో. ఇష్టానుసారం పిచ్చి ప్రేలాపనలు పేలితే సహించేది లేదు. 6నెలల్లో ఈ ప్రభుత్వం పోవడం, తెలుగుదేశం జనసేన ప్రభంజనంతో మా ప్రభుత్వం రావడం ఖాయం. అది గుర్తు పెట్టుకోవాలని ప్రత్తిపాటి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు వున్నారు.

# ఆర్చి పనులు పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ రఫాని



చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : పట్టణంలోని పురుషోత్తపట్నం ఎంట్రన్స్ అడ్డరోడ్ సెంటర్ నందు జరుగుతున్న ఆర్చి పనులను గురువారం మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని పరిశీలించారు. వేగవంతంగా పనులు జరుగుతున్న నేపథ్యంలో కాంట్రాక్టర్ వట్టెం శ్రీను ను అభినందించారు. అలాగే పనుల నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి.ఈ.రమణ, ఏఈ శ్రీనివాస్, కాంట్రాక్టర్ వట్టెం శ్రీనివాసరావు తదితరు లున్నారు.

# చంద్రబాబు అభిమాని కుటుంబానికి ప్రత్తిపాటి పరామర్శ



నాదెండ్ల మేజర్ న్యూస్ : పార్టీ కార్యకర్తలకు తెలుగుదేశం ఎప్పుడూ అండగా ఉంటుందని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు గురువారం పేర్కొన్నారు. నాలుగున్నరేళ్లుగా జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనకు ఎదురొడ్డి పార్టీని కాపాడుకుంటున్న కార్యకర్తలు అందరికీ పాదాభివంద నాలన్నారు. తెదేపా అధినేత చంద్రబాబును అరెస్టు చేశారనే మనోవేదనతో ఇటీవల మృతిచెందిన ఆయన అభిమాని మొగిలి సత్యనారాయణ(60) కుటుంబసభ్యులను ప్రత్తిపాటి పుల్లారావు పరామర్శించారు. యడ్లపాడులో సత్యనారాయణ కుటుంబసభ్యుల ను గురువారం కలసిన ఆయన పార్టీ తరపున వారికి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. స్థానిక తెదేపా నాయకులు, కార్యకర్తలతో కలిసి సత్యనారాయణ చిత్రపటానికి అంజలి ఘటించారు. అనంతరం మృతుడి కుటుంబసభ్యులకు ప్రత్తిపాటి ధైర్యం చెప్పారు. సత్యనారాయణ మృతికి సంబంధించిన వివరాల ను అడిగి తెలుసుకున్నారు. ప్రసారమాధ్యమాల్లో చంద్రబాబు అరెస్టు, రిమాండు, కారాగారానికి తరలిస్తున్న వార్తలు చూస్తూ కుప్పకూలి సత్యనారాయణ మృతిచెందినట్లు కుటుంబసభ్యులు ప్రత్తిపాటికి తెలిపారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశార న్న మనస్తాపంతోనే గత నెల 19న మంచం మీద ఒరిగి.. అలాగే మృతిచెందారని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఉప్పరపాలెంలో పల్లె నిద్ర



ఎడ్లపాడు, మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లా ఎస్పీ వై రవిశంకర్‌రెడ్డి ఆదేశాల మేరక మండలంలోని ఉప్పరపాలెం గ్రామంలో పోలీసు శాఖ ఆధ్వర్యాన పల్లెనిద్ర కార్యక్రమం బుధవారం రాత్రి నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధిలో గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సురేష్ సిబ్బందితో కలిసి గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతినెలా రెండోశనివారం పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. మండలం పరిధిలోని 23 గ్రామాల్లో ఉప్పరపాలెంలోనే అధిక కేసులు ఉన్నాయన్నారు. మైనర్లకు బైకులు ఇవ్వద్దన్నారు. వాహనాలు నడిపే క్రమంలో హెల్మెట్, కారులో సీటుబెల్టు తప్పని సరిగా ధరించాలన్నారు. చట్టపరమైన సమస్యలకు తప్పక తాము పరిష్కరిస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. సమస్యలను రాతపూర్వకంగా తమకు ఫిర్యాదు చేసినట్లయితే సామరస్యంగా పరిష్కారమయ్యేలా కృషి చేస్తామన్నారు. అనవసరమైన గొడవలు, ఘర్షణలు పడితే ఆర్థిక, ఆరోగ్య, సామాజిక, కుటుంబ పరమైన ఇబ్బందులు ఎదర్కొన వలసి వస్తుందన్నారు. వివాదాలకు దూరంగా పల్లెల్లో ప్రశాంత వాతావరణాన్ని నిర్మించేందుకు ప్రజలు పోలీసులతో భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ములకలూరు లో ఆయుష్ వైద్య శిబిరం




నూజెండ్ల మేజర్ న్యూస్: మండలంలోని ములకలూరు గ్రామంలో ఆయుష్మాన్ భవ కార్యక్రమం డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ఆయుష్ వైద్యాధికారి ఆధ్వర్యంలో ఆయుష్ ఆరోగ్య మేళ ఎం బి రాజేంద్ర కుమార్ కమిషనర్ డాక్టర్ పద్మ జాతి ప్రాంతీయ ఉపసంచాలకులు ఆదేశానుసారము గ్రామంలో ఆయుష్ మేళ నిర్వహించి సుమారు 54 మందికి బిపి పరీక్షలు ఆరోగ్యం పైన అవగాహన కలిగించి దీర్ఘకాలిక వ్యాధులకు వాత వ్యాధులకు రక్త చాపముకు మధుమేహంనకు ఆమ్లపిత్తం వ్యాధికి ఆయుష్ మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహాలక్ష్మి ఏఎన్ఎం ఆశాకార్యకర్త మరియమ్మ, గంగమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక సాధికార బసుయాత్ర మంత్రులకు స్వాగతం పలికిన ఎమ్మెల్సీ మర్రి



చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : సామాజిక సాధికార యాత్ర పేరిట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన బస్సు యాత్రలో పాల్గొనేందుకు గురువారం గుంటూరు విచ్చేసిన మంత్రులు జోగి రమేష్, ఆదిమూలం సురేష్ కు ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ స్వాగతం పలికారు. స్థానిక ఐ. బి. బంగ్లాలో పుష్ప గుచ్ఛం అందజేసి వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సామాజిక సాధికార యాత్ర చేపట్టే అర్హత జగనన్న ప్రభుత్వానికి మాత్ర తమే ఉందన్నారు. అన్ని వర్గాలకు అండగా ఉన్న ప్రభుత్వం వైసిపి మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి తదితరులున్నారు.

## క్షయవ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారంపంపిణీ



తెనాలి, మేజర్ న్యూస్ : తెనాలి పట్టణంలోని పద్మశాలిపేట మున్షీమస్తాన్ మున్సిపల్ ఉర్దూ ఎలిమెంటరీ స్కూల్ఆవరణలో ఏర్పాటుచేసిన జగనన్నఆరోగ్యసురక్ష కార్యక్రమంలోభాగంగా తెనాలిపట్టణంలోనిక్షయ వ్యాధిగ్రస్తులకుమున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారుమూరి హెలెన్ నిర్మల,19వ వార్డు వైసిపి ఇన్చార్జి శ్రీ చుండూరుసాయి గారుచేతుల మీదుగా గురువారం పౌష్టికాహారం పంపిణీ చేయడంజరిగినది.ఈ కార్యక్రమంను ఉద్దేశించి తెనాలి సూపర్వైజర్ డాక్టర్ పల్లేకొండ రవికుమార్ మాట్లాడుతూ అనుమానిత క్షయవ్యాధి లక్షణాలుఉన్నవారికికళ్ళే సేకరించితెనాలిప్రభుత్వ వైద్యశాలనందుపరీక్ష నిర్వహిస్తు న్నామని చెప్పారు.క్యాంపుకు వచ్చినవారికి క్షయవ్యాధిపై అవగాహన కల్పిస్తున్నామని, మందులువాడుతున్న మన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులకు స్టేట్ బ్యాంక్ వారి ఆర్థిక సహాయంతో పౌష్టికాహారం పంపిణీ చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 19 వవార్డువైసిపి ఇన్ చార్జ్ శ్రీ చుండూరుసాయి, ఏసిపి జెడ్.సుధాకర్ ,డిప్యూటీపారామెడికల్ ఆఫీసర్ జంగంశ్యామ్, యుయల్ బి ఆరోగ్య విస్తరణాధికారిఅందె బాలచంద్రమౌళి, శానిటరీఇన్స్పెక్టర్ ఏ రామచంద్రరావు,హెల్త్ విజిటర్ పుష్పలత,దాసరి విజయకుమారితదితరులు పాల్గొన్నారు.

## హెూమ్ గార్డు ఆశీర్వాదం మృతి



చిలకలూరిపేట మేజర్ న్యూస్ : చిలకలూరిపేట అర్బన్ పోలీస్ స్టేషన్లో హెూంగార్డుగా పని చేస్తున్న ఆశీర్వాదం గురువారం మృతి చెందారు. ఆశీర్వాదం కొంత కాలంగా అనారోగ్యంతో బాధప డుతున్నారు. ఎడ్లపాడు మండలంలోని ఉన్నవ గ్రామంలో ఆయన తుది శ్వాస విడిచారు. నిరంతరం విధినిర్వహణలో ఉంటూ, ప్రజలతో సన్నిహిత సంబంధాలు కలిగివుండే ఆశీర్వాదం మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు. అర్బన్ లో పనిచేసే సహచర పోలీస్ సిబ్బంది ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రఘాడ సంతాపం తెలియజేసారు.

## కోమటినేనివారిపాలెంలో గ్రామసభ



చిలకలూరిపేట రూరల్, మేజర్ న్యూస్ : మండలంలోని కోమటినేనివారి పాలెం గ్రామంలో చిలకలూరిపేట మండల వ్యవసాయ అధికారి టి శ్రీలత ఆధ్వర్యంలో గురువారం జిల్లా వ్యవసాయాధికారి మురళి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ ఖరీఫ్ లో వేసిన పంటలకు గాను పంట నమోదు కార్యక్రమం జరిగినదని, దీనికి సంబంధించిన రైతుల జాబితాను గ్రామ సచివాలయాలు మరియు రైతు భరోసా కేంద్రాల యందు సామాజిక తనిఖీ నిమిత్తం ప్రదర్శించడం జరిగినదని తెలిపారు. ఈనెల 26 నుండి 29 వరకు ఈ జాబితాలు ప్రదర్శించడం జరుగుతుంది .జాబితాలో ఏమైనా మార్పులు ఉన్నట్లయితే రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులకు ఫిర్యాదు చేయాలన్నారు. వాటిని వెంటనే నివృత్తి చేయడం జరుగుతుందన్నారు. దీనికి సంబంధించి రైతుల జాబితాను గంగన్న పాలెం గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా చదివి వినిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు నల్లూరి సాంబశివరావు, జిల్లా వనరుల కేంద్రం డిడిఏ శివ కుమారి , నరసరావుపేట సహాయ వ్యవసాయ సంచాలకులు పి మస్తానమ్మ, మండల వ్యవసాయ అధికారి టి. శ్రీలత, జిపి శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు జిపిఎఫ్, సరెండర్ లీవ్ బిల్లులు చెల్లించాలి




గుంటూరు, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఉద్యోగుల జిపిఎఫ్ రుణములు సరెండర్ లీవులు ఏపీ జి ఎల్ ఐ %×% బిల్లులు చెల్లించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి ఏపీ జి ఈ ఆర్ .గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్ బాష గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా కార్యాలయము నందు జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా ఈ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులు దాచుకున్న జిపిఎఫ్ ఋణాలు గత 6 నెలలు నుండి ఈరోజు వరకు చెల్లించకపోవడం సరెండర్ లీవ్ బకాయిలు గత రెండు సంవత్సరముల నుండి చెల్లించలేదని అలాగే ఉద్యోగులు దాచుకున్న ఏపీ జి ఎల్ ఐ బాండ్లు మ్యూచిరిటి అయినా ఈరోజు వరకు ఉద్యోగులకు చెల్లించలేదని జిల్లా అధ్యక్షులు చాంద్ బాష ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉద్యోగులు దాచుకున్న జిపిఎఫ్ డబ్బులు సరెండర్ లీవ్ బిల్లులు మరియు ఏ పి జి ఎల్ ఐ మెచ్యూరిటీ డబ్బులు ఉద్యోగ ఖాతాల్లో జమ చేయాలని విజ్ఞప్తి చేశారు దీనికి సంబంధించిన ఉత్తర్వులు ఇవ్వాల్సినదిగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారికి లేఖ పంపుతామని తెలిపారు. అలాగే ఉద్యోగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగ హక్కుల ప్రధాన అజెండగా పనిచేసే ఏకైక సంఘం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అని పునరుద్ఘాటించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చాంద్ బాష, జిల్లా ఉపాధ్యక్షులు శ్యామ్ హుస్సేన్ ఖాన్, సంయుక్త కార్యదర్శి యల్ భరత్ కుమార్ నగరశాఖ అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, నగర శాఖ పొన్నూరు తాలూకా యూనిట్ అధ్యక్షులు హరిబాబు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలంటూ వినతి

### తెనాలి ట్యాంక్ బండ్ పై గుర్రం జాషువా శిష్యులు అబ్రహం విగ్రహం ప్రతిష్టించాలని విన్నపం

తెనాలిరూరల్, మేజర్ న్యూస్: రూరల్ మండలం కొలకలూరు గ్రామంలో ప్రారంభించిన సామాజిక సాధికారి బస్సు యాత్ర కార్యక్రమానికి విచ్చేసిన వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్యవరప్రసాద్ కు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు కొలకలూరి పాపారావు,కోడూరు రమేష్ మాదిగ సామాజిక వర్గానికి నియోజక వర్గంలో తగిన ప్రాధాన్యత ఇవ్వాలంటూ గురువారం వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలో ఓట్ల శాతం ఎక్కువగా ఉన్న మాదిగలకు వెన్ను చూపుతున్నారని సర్పంచ్, ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికలలో గెలుపు కోసం మాదిగలు అహర్నిశలు కృషి చేశారన్నారు.మాదిగ పల్లెల్లో మౌలిక సదుపాయాలు కరువైయాయని నియోజకవర్గంలో ఉన్న మాదిగ పల్లెల్లో సరైన సీసీ రోడ్లు లేవని అభివృద్ధికి మాదిగ పల్లెలు ఆమడ దూరంలో ఉన్నాయన్నారు.అదేవిధంగా ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన తెనాలి ట్యాంక్ బండ్ పై గుర్రం జాషువా ప్రియ శిష్యులు మధురకవి నూతక్కి అబ్రహం విగ్రహాన్ని ప్రతిష్టింపచేయాలని కోరారు.



# గడప-గడపకి మన ప్రభుత్వం నకు 180రోజులు



వినుకొండ మేజర్ న్యూస్: గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమం 180వ రోజులో భాగంగా పట్టణంలోని ఓబయ్య కాలనీ సచివాలయం పరిధిలోని 23 వార్డు (కోటనాల్స బజార్) నందు గడప-గడపకి మన ప్రభుత్వం అంటూ పట్టణ, సచివాలయం స్థాయి ఉద్యోగులను వెంటపెట్టుకొని ప్రతీ గడపని సందర్శిస్తున్న సందర్భంగా ప్రతీ కుటుంబ సభ్యుడు జగనన్న ప్రభుత్వంలో, మీ ఆధ్వర్యంలో మాకు అర్హత ఉన్నంత వరకు అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయని, మా పేద కుటుంబాలకి ఆర్థిక సహాయం ఎంతో మేలు చేస్తుందని వార్డు ప్రజలు వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు కి విన్నవించుకోవడం జరిగినది. వార్డులో జగనన్న నవరత్నాల పథకాలలో భాగంగా అర్హత ఉన్న పేద వాళ్లందరికీ ఇళ్ళు పథక%శీ% క్రింద ఇళ్ళు లేని పేదవాళ్ళకి సొంత ఇంటి కళ మీవల్లనే సాధ్యం అవుతుందని లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేశారు. వార్డు ప్రజలను ఉద్దేశించి శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ తాను నియోజకవర్గంలో పూర్తి చేసిన ప్రతి పనిని జీవి ఆంజనేయులు చేశానని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.కేవలం 60 లక్షల రూపాయలతో వినుకొండ పట్టణ త్రాగు నీటి సమస్యను తీర్చలేని అసమర్థుడైన నువ్వు వినుకొండని అభివృద్ధి చేశావంటే ప్రజలు ఎలా నమ్ము తారని అన్నారు.10 సంవత్సరాలు వినుకొండ శాసనసభ్యునిగా ప్రజలు అవకాశం కల్పిస్తే వినుకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధికి ఆమడ దూరంగా నిలిపి కమీషన్ల కోసం అభివృద్ధి పనులు వాయిదా వేసింది మీరు కాదా? అని ప్రశ్నించారు.10 సంవత్సారాలు ఎమ్మెల్యే గా పనిచేసిన జివి ఆంజనేయులు ఈ వినుకొండ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమిటో? ప్రస్తుతం వినుకొండ నియోజకవర్గం శాసనసభ్యనిగా ఉన్న బొల్లా బ్రహ్మనాయుడు అధికారంలోకి వచ్చిన 3 సంవత్సరాలలోనే వినుకొండకు చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలందరికి తెలుసునని అన్నారు. స్కిల్ డౌలప్మెంట్ అంటూ అధికారాన్ని అడ్డు పెట్టుకొని ప్రభుత్వ ధనాన్ని లూటి చేసాడు కాబట్టే ఈ రోజు జైల్లో ఉన్నాడని తప్పు చేసిన వాళ్ళకి శిక్ష తప్పదని అన్నారు.ఒక్క మాటలో చెప్పాలంటే చంద్రబాబు నాయకుడు గతంలో ఒక రాక్షసుడిగా మారి రాష్ట్రంలో అరాచకం సృష్టించి కార్యకర్తలను రెచ్చగొట్టి పోలీసులపైనే దాడి చేయించడమే కాకుండా, ప్రభుత్వం కక్ష సాధిస్తోందనే తప్పుడు ప్రచారం చేసే ప్రయత్నం చేసాడని అన్నారు.

# పట్టణంలోరోడ్డు, డ్రైన్స్ పరిశీలన మున్సిపల్ చైర్మన్





చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : పట్టణంలోని 11 వ వార్డు మానకొండపాలెం నందు 60 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న రోడ్స్, డ్రైన్స్ ల్లను గురువారం మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని పరిశీలించారు. పనులను వేగవంతగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రఫాని మాట్లాడుతూ పట్టణంలో మంత్రి రజిని సహకారంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో చేపడుతున్నఅనేక అభివృద్ధి పనులలో భాగంగా చిలకలూరిపేట పట్టణంలోనూ పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. మున్సిపల్ పరిధిలోని పట్టణంలో రోడ్లను డ్రైన్లు వేగవంతంగా పనులు పూర్తి చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజిని తెలియజేశారు అన్నారు. పట్టణంలో వర్షాలు పడే సమయానికి పట్టణంలో నీరు నిలవకుండా ముందు జాగ్రత్త చర్యగా పలు వార్డుల్లో డ్రైన్ లోను నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి.ఈ.రమణ, మున్సిపల్ ఏఈ. శ్రీనివాస్, తదితరులున్నారు.